RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.


Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 10 పేజీలు: 08 మంగళవారం 24 జూన్ 2025

## రైతు భరోసా సంబరాలు చేపట్టాలి..

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపు

ప్రజా గొంతుక డెస్క్ రైతు భరోసా నిధుల విడుదల నేపథ్యంలో.. మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలను పెద్ద ఎత్తున చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు.గాంధీభవన్‌లో సోమవారం టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్యక్షతన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేశామని తెలిపారు. ఇప్పటివరకు కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. ఎకరాకు రూ.12 వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించామన్నారు.రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24 తో పూర్తవుతుందన్నారు. ఈ సందర్భంగా రేపు 4 గంటలకు అన్ని మండల కేంద్రాలలో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని కాంగ్రెస్ నేతలకు సూచనలు ఇచ్చారు.



## తొక్కిపట్టి నార తీస్తాం



ప్రజా గొంతుక డెస్క్ మేం చట్టబద్ధంగా వ్యవహరించాలి కాబట్టి పద్ధతిగా ఉంటున్నాం. ఎన్నో దెబ్బలు తిని, ఇక్కడి వరకు వచ్చాం. పిచ్చివేషాలు వేస్తే తొక్కి నారతీస్తాం. ప్రజల్లో భయాందోళన కలిగించాలని చూస్తే సహించం" అని పవన్ హెచ్చరించారు.అంతేకాదు.. వైసీపీకి ప్రతిపక్షానికి కావాల్సిన సంఖ్య కూడా లేదు.. కానీ ప్రతిపక్ష హోదా కావాలని గగ్గోలు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదనే రోజురోజుకూ దిగజారి వ్యవహరిస్తున్నారని సీరియస్ అయ్యారు. ప్రజలకు సుపరిపాలన అందించాలనే లక్ష్యంతోనే తాము సైలెంట్ అభివృద్ధి చేసుకుంటూ ముందుకు పోతున్నాం. మా మౌనాన్ని చేతగాని తనంగా చూడొద్దు. మరోసారి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేస్తే చట్టపరంగా కఠిన శిక్షలు తీసుకుంటామని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.



## గబ్బర్ సింగ్ ఇప్పుడు రబ్బర్ సింగ్

ప్రజా గొంతుక డెస్క్ ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ గబ్బర్ సింగ్‌లా డైలాగులు చెప్పాడని, ఇప్పుడు మాత్రం రబ్బర్ లా మెలికలు తిరుగుతున్నాడంటూ ఘాటైన విమర్శలు చేసారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ మంత్రి ఆర్కే రోజా.తాజాగా విడుదల చేసిన వీడియోలో కూటమి సర్కార్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలపై తీర్పు రిజర్వ్

ప్రజా గొంతుక డెస్క్ స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణహైకోర్టుసోమవారం విచారణ జరిపింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది.ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలనే నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటీషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తర్వాత న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. కాగా 2024 ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన విషయం తెలిసిందే.






## రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ


ప్రజా గొంతుక డెస్క్ ఏపీ ప్రభుత్వం మూడు విడతలుగా అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయనుంది. తొలి విడత నిధుల విడుదలకు ముహూర్తం ఖరారు చేసింది.

## 15ఎకరాల రైతులకు నిధులు జమ

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో రైతు భరోసా నిధుల విడుదల కొనసాగుతుంది. వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ. 6 వేల చొప్పున పెట్టుబడి సాయం నిధులను సోమవారం నుంచి విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. శు క్రవారం వరకు 7 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది. శనివారం రోజున 9 ఎకరాల వరకు భూమి ఉన్న రైతుల బ్యాంక్ అకౌంట్లలో రైతు భరోసా నిధులను జమ చేసింది. తాజాగా సోమవారం 15 ఎకరాలలోపు ఉన్న రైతుల ఖాతాల్లోకి రైతుభరోసా నిధులు జమ చేసినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ రోజు మరో రూ. 513.83 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొత్తం 67.01 లక్షల మంది రైతుల ఖాతాలలోకి రూ.8284.66 కోట్ల రైతు భరోసా నిధులు జమ అయినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.




## రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడు



ప్రజా గొంతుక డెస్క్ చేసిన తప్పును సమర్థించుకోవడం ఇంకా దారుణం. జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడు. రప్పా రప్పా అంటే తప్పేంటని అడగడం ఆయన మానసిక స్థితిని తెలియజేస్తోంది" అని అనిత విమర్శించారు.

## చంద్రబాబుపై వైఎస్ జగన్ ధ్వజం

ప్రజా గొంతుక డెస్క్ మీ పర్యటనల సమయంలో, మీ మీటింగుల్లో చనిపోయిన వారి విషయంలో మీరు ఏం చేశారు? ఎంత చేశారు? ఎంత మేర చేశారు? మీరా మానవత్వం గురించి, నైతికత గురించి మాట్లాడేది? ఇప్పటికైనా మారండి! అని ఎక్స్ ఖాతాలో వైఎస్ జగన్ పోస్ట్ చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 24 జూన్ 2025



## డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ సిద్ధాంతాన్ని అమలు చేస్తున్న ప్రధాని మోడీ

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో బీజేపీ మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా మొక్కలు నాటి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ, “డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ భారత రాజకీయాల్లో అసాధారణ వ్యక్తి. ఆయన జీవితం, త్యాగం దేశభక్తికి, జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలుస్తుంది” అన్నారు. అతను 1951లో “ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ చలేగా” అనే నినాదంతో భారతీయ జనసంఘ్ ను స్థాపించారని గుర్తుచేశారు. ఆయన కలలుగన్న విధంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఆర్టికల్ 370 రద్దు చేయడం ద్వారా దేశ సమైక్యతకు బీజం పడ్డిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు గోలి రాజు, కొయ్యల మల్లేశ్ మాదిగ, నోముల చంద్రయ్య గౌడ్, నోముల శంకర్ గౌడ్, పగిడి పాల అనిల్, నోముల రాజు గౌడ్, ఎర్రగిన్నెల వెంకటేష్ చారి, ఉప్పల పరమేష్, నోముల రమేష్ గౌడ్, వెంకన్న, జెల్ల శివ, జంపుల క్రాంతి, నోముల వెంకట్, నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# టీ యు సి ఐ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




టీ యూ సి ఐ తెలంగాణ రాష్ట్ర మహాసభ లో ఖమ్మం జిల్లాకు సంబంధించిన జి. రామయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గా మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డి శ్రీనివాసరావు కె శ్రీనివాస్ సి వై పుల్లయ్య లుఎన్నిక.తేదీ 22:06:2025 నాడు నిజామాబాదులో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు జరిగాయి. 21 నాడు బహిరంగ సభ కార్మిక ప్రదర్శన జరిగింది. 22వ తేదీన ప్రతినిధుల సభ జరిగింది. ఈ మహాసభలలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీ యూ సి ఐ)తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జి రామయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.కే శ్రీనివాస్ సీ వై పుల్లయ్య, శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా జి రామయ్య మాట్లాడుతూ మహాసభ కార్మిక సమస్యలపై భవిష్యత్తు పోరాటాలపై సుదీర్ఘంగా చర్చ జరిగిందన్నారు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పైకార్మిక వర్గం మరింతగా పోరాడాలని ఐక్య ఉద్యమాలు నిర్మించాలని బలమైన కార్మిక పోరాటాలతోనే మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేయగలుగుతామని వారు పిలుపునిచ్చారు. మోడీ ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారుడిమాండ్ చేశారు. ఇరాన్ పై అమెరికా అండతో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న నరమేధాన్ని వెంటనే నిలిపివేయాలని మహాసభ డిమాండ్ చేసింది వారన్నారు.కగార్ పేరుతో ఆదివాసీ గిరిజనులపై కొనసాగిస్తున్న నర మేదాన్ని నిలిపివేయాలని మహాసభ డిమాండ్ చేసింది. జూలై 9 న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు హమాలీలకు ఆటో మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికులకు 26 వేల రూపాయలు కనీస వేతనం అమలు చేయాలని, ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు సింగరేణి ఆర్టీసీ రంగాలను ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని ఎల్ఐసి రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరకు ఇళ్ల స్థలాలు ఇల్లు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు జీతాలు చెల్లించాలని గత ఐదు రోజుల నుండి విధులు బహిష్కరించి నిరవధిక నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారి ఆందోళనలకు టియుసిఐ మద్దతు ప్రకటిస్తుందని వారు తెలిపారు తక్షణమే కార్మికులకు వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి టియుసిఐ పనిచేస్తుందని వారు తెలిపారు.

## మధిర - జమలాపురం-మైలవరం - విజయవాడ ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీస్ ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




మధిర డిపో పరిధి లో గల జమలాపురం నుండి మైలవరం మీదుగా విజయవాడ కు కొత్త బస్సు సర్వీస్ ను ప్రారంభిస్తున్నట్లు మధిర డిపో మేనేజర్ డి. శంకర్ రావు ఒక ప్రకటన లో తెలియజేసారు ఈ బస్సు మధిర లో ఉ.06:00 గ ల కు బయలుదేరి జమలాపురం - మైలవరం మీదుగా విజయవాడ కు 08:15 గం. లకు చేరుకొని తిరిగి విజయవాడ లో ఉ.08:30 ని. లకు బయలుదేరి మైలవరం- జమలాపురం మీదుగా మధిర కు ఉ.10:45 గం. లకు చేరుకొంటుంది.తిరిగి మధిర లో ఉ.11:00 గ.లకు బయలుదేరి అదే రూట్ లో విజయవాడ వెళ్లి అక్కడి నుండి మ.13:30 గ. లకు బయలుదేరి అదే రూట్లో 15:45 ని. లకు మధిర కు చేరుకొంటుంది. తిరిగి మధిర లో సాయంత్రం 16:00 గం, లకు బయలుదేరి జమలాపురం - మైలవరం - మీదుగా విజయవాడ కు 18:15 గ. లకు చేరుకొంటుంది. తిరిగి విజయవాడ లో 18:30 గం. లకు బయలుదేరి అదే రూట్ లో మధిర కు 20:45 ని.లకు చేరుకొంటుంది. కావున ఇట్టి నూతన సర్వీస్ ను ఆ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గచ్చిబౌలి ఫ్లై ఓవర్ కు పీజేఆర్ పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కర్క నాగరాజు


ప్రజా గొంతుక కూకట్ పల్లి



ఈ నెల 28న ప్రారంభించబోతున్న కొండాపూర్ నుండి గచ్చిబౌలి ఫ్లైఓవర్ కు దివంగత కార్మిక నేత, మాజీ కార్మిక శాఖ మంత్రి, మాజీ సి.ల్.పి లీడర్ పి. జనార్దనరెడ్డి పేరు పెట్టడం పట్ల పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు టి.పి.సి.సి. లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.గరిబోళ్ల బిడ్డ,పీజేఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తుంచి, అయన 1995 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకుడిగా కేవలం 26 మంది ఏమ్మెల్యేల సహకారం తో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రజా సమస్యలపై అలుపెరుగనిపోరాటం చేసి ఏలూరు స్కాం, ఇమాక్స్ థియేటర్ ల్యాండ్, తెలంగాణ ప్రాంత సమస్యలు అయినా పెద్దమనుషుల ఒప్పందం, ముల్కి నిబంధనలు,610.జి.ఓ., పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులరిటీ, ఆలమట్టి డ్యామ్ ఎత్తు, హైదరాబాద్ జంట నాగరాలకు కృష్ణా నీళ్లు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ నగరానికి మెట్రో ట్రైన్ అవశ్యక్తను గుర్తించి ఢిల్లీకి వెళ్లి మెట్రో పితామహుడు శ్రీధరన్ కలిసి మెట్రో కావాలని పోరాటం, అనేక మంది పేద ప్రజలకు హైదరాబాద్ నగరం లో పట్టాలు ఇప్పించడం ఇలా అనేక సమస్యల పై స్వపక్షం అయినా, విపక్షం అయినా ప్రజాల పక్షాన పోరాటం చేసిన గొప్ప నాయకుడు పీజేఆర్ గచ్చిబౌలి కు ఫ్లై ఓవర్ కు పీజేఆర్ పేరు పెట్టడం వల్ల వారికి నిజమైన నివాళి అర్పించి నట్టు అయ్యింది. పీజేఆర్ కు సముచిత గౌరవాన్నివ్వడం పట్ల సంతోషాన్ని వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి నుంచి కూడా పీజేఆర్ పోరాట పటిమను ప్రజలతో ఆయన మెలిగిన తీరును సందర్భం వచ్చినప్పుడల్ల ప్రశంసిస్తూనే ఉన్నారని గుర్తు చేశారు.హైదరాబాద్ అంటే పీజేఆర్, పీజేఆర్ అంటే హైదరాబాద్ అనే స్తాయికి వారు వెళ్లారని పేద ప్రజల గుండెల్లో వారు చిరస్తాయి గా నిలిచిపోయారన్నారు. తెలంగాణా వచ్చిన తరువాత బి.ఆర్.యస్ ప్రభుత్వం ఆయనను పట్టించు కోలేదు. కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తుమన్నారు.పీజేఆర్ చేసిన పోరాటాలకు గుర్తుగా అయన పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

## రాయికల్ మండల బీజేపీ అధ్యక్షుడు గా ఆకుల మహేష్

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ మండలంలోని రామాజీ పేట్ గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపిటిసి, పార్టీ సీనియర్ నాయకులు ఆకుల మహేష్ ను మండల అధ్యక్షుడుగా నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు నియామక పత్రాన్ని మహేష్ కు అందజేశారు.మహేష్ ప్రస్తుతం బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా,మండల పార్టీ ఇంచార్జీ గా పదవి బాధ్యతలు నిర్వహిస్తూ,పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నాడు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఆకుల మహేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించిన ఎంపీ ధర్మపురి అరవింద్,జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు,జిల్లా సీనియర్ నాయకులు మోరపల్లి సత్యనారాయణ,నియోజక వర్గ ఇంచార్జీ భోగ శ్రావణి కి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే తన నియామకం కు కృషి చేసిన బీజేపీ పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి,మాజీ అధ్యక్షులు వేణు,సీనియర్ నాయకులకు మహేష్ కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ,కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా,గ్రామ గ్రామాన బీజేపీ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోండి

పరిగి డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి
ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గ, ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని పరిగి డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పరిగి డిపో నుండి రాష్ట్రంలోని వివిధ దేవాలయాల ప్రత్యేక బస్సులను 27 /06/2025న నడపడానికి నిర్ణయించడం జరిగింది టూర్ ప్యాకేజీ వివరాలు ఇలా ఉన్నాయి, 1150/ 600 హైదరాబాద్ నుండి వర్గల్ సరస్వతి మాత ఆలయం కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం కొండపోచమ్మ దేవాలయం కోటిలింగాల సిద్దిపేట వేములవాడ కొండగట్టు ధర్మపురి రెండు రోజులు ఒక్కొక్క బస్సుకు కనీసం 40 మంది ప్రయాణికులు ఉన్నట్లయితే ఆర్టీసీ బస్సు మీయొక్క గ్రామం నుండి కానీ కాలనీ నుండి కానీ నేరుగా బస్సు నడపబడును కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పరిగి డిపో ఆదాయాన్ని పెంచాలని పరిగి డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి తెలియజేశారు, మరింత సమాచారం కొరకు (9440313917)(9490215648)(7569065644) ఈ నెంబర్లకు కాల్ చేయాలని తెలియజేశారు.

## భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, శ్రీ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఘనంగా నివాళులు

తరిగోపుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి



ఈరోజు భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది, తదనంతరం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ ప్రముఖ రాజకీయ న్యాయవాది , విద్యావేత్త , మొదటి తరం దేశభక్తుడు అతను భారతీయ జనసంగ్ వ్యవస్థాపకుడు , స్వతంత్ర అనంతరం నెహ్రూ మంత్రివర్గంలో పరిశ్రమల సరఫరా మంత్రిగా పనిచేశారు, జమ్మూ కాశ్మీర్లో 370 ఆర్టికల్ ను వ్యతిరేకించి జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదాని వ్యతిరేకించారు .ఒకే దేశం ఒకే పతాకం ఒకే రాజ్యాంగం ఒకే ప్రధాని అనే నినాదాన్ని ఇచ్చారు దేశ ఐక్యత కోసం జీవితాంతం అహర్నిశలు కృషి చేశారు అన్నారు , ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రాం బ్రహ్మచారి , కొన్ని రాజు, అంకం నాగభూషణం మహేష్ యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ ముగ్గుపోసే కార్యక్రమం...

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):





కాజీపేట మండలం 46వ డివిజన్ పరిధిలోని మడికొండ లో వర్ధన్నపేట నియుజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఇ.పి.యెస్ అధికారి కె.ఆర్.నాగరాజు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల భూమిపూజ కార్యక్రమం జరిగింది.అనంతరం ఇందిరమ్మ కమిటీ మెంబెర్ వస్కుల శివ నాగరాజు గురం జ్యోతి అమర్నాథ్,వస్కుల ఇందిరా భిక్షపతి,పెనుకుల వినయ్లబ్ధిదారు కుటుంబానికి బట్టలు పెట్టి ఆశీర్వదించి దళారులు ఎవరికి ఒక న్యాయ పైసా ఇవ్వకుండా నిర్ణీత కాల వ్యవధిలో ఇంటి నిర్మాణం పూర్తి చేస్తమన్ని తెలియజేశారు.మడికొండ ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల కుటుంబాలు మన ఎమ్మెల్యే నాగరాజు కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్,నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వస్కుల శ్రీను,మాజీ ఎంపిపి బిల్ల రవీందర్,యూత్ మండల అధ్యక్షుడు బరిగెల శ్రవణ్,రామాలయం చైర్మన్ అర్జున్,పసునూరి శ్రీను,నమిండ్ల కృష్ణ,బొజ్జ శ్రీను,వేణు,సుమన్,భాను నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపాలిటీలో కనీస అవసరాలు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



సిపిఎం మధిర మున్సిపాలిటీ లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పేర్కొన్నారు. మధిర స్థానిక బోడెపూడి భవనం నందు మధిర పట్టణ కమిటీ, శాఖ కార్యదర్శుల, మరియుముఖ్య కార్యకర్తల సమావేశం మండవ ఫణీంద్ర కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పేద ప్రజలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వటంలో ఈ ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని పేర్కొన్నారు. అభివృద్ధి అంటే కోట్ల రూపాయలతో రింగ్ రోడ్లు, డ్రైనేజీలు, మాత్రమే కావని వాటికన్నా ముందు కనీసం కనీస అవసరాలు పేద ప్రజలు బతకాలి అంటే వారికి ఇండ్లు ఇళ్ల స్థలాలు, విద్యా, వైద్యం, ఉపాధి లాంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు పరచటంలో పూర్తిగా వైఫల్యం చెందాయని తెలిపారు. మధిరలో కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రిని నిర్మించి దానిని ఇప్పటికీ ప్రారంభించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు, కాంగ్రెస్ ప్రభుత్వం చాలా కాలం అధికారంలో ఉన్నది అయినా కానీ నేటికీ ఇండ్ల ఇళ్ల స్థలాలు ఇవ్వటంలో పూర్తిగా వైఫల్యం చెందారు అన్నారు. మధిర నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న కాలంలో మాత్రమే పేదలకు రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయబడ్డాయని అంతేకాకుండా మధిర మున్సిపాలిటీలో ఏ పేద కుటుంబానికి అయినా ఇండ్లు ఇళ్ల స్థలాలు అందాయంటే అది ఒక్క సిపిఎం పార్టీ ఎమ్మెల్యే ద్వారానే సాధ్యపడిందని తెలిపారు. మధిర మున్సిపాలిటీలో అర్జునవాడలో బంజారా కాలనీలో హనుమాన్ కాలనీలో ఎంప్లాయిస్ కాలనీలో ముస్లిమ్స్ కాలనీలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇండ్లు ఇచ్చిన చరిత్ర ఒక్క సిపిఎం పార్టీ ఎమ్మెల్యేలకే సాధ్యపడింది అన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రచారాల తప్ప ఒక్క పేదవాడికి కూడా ఇండ్లు ఇళ్ల స్థలాలు నేటికీ మధిర నియోజకవర్గంలో అందలేదని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేద ప్రజలను మోసం చేసింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో దాచారం చేస్తుందన్నారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒకరిపై ఒకరు స్టేట్మెంట్ ఇవ్వటం కాకుండా పేద ప్రజల కనీస సౌకర్యాలు పై దృష్టి పెట్టాలని అన్నారు. మధిర నియోజకవర్గంలో పేద ప్రజల సమస్యలపై సిపిఎం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పడకండి మురళి జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు పట్టణ కమిటీ సభ్యులు పాపినేని రామ నరసయ్య పుచ్చకాయల కిషోర్ ఫాతిమా బేగం నాయకులు పెంటి వెంకటరావు సిద్దావలి తేలపోలు రాధాకృష్ణ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి స్కూల్ పరిధిలో స్కూల్ జోన్ బోర్డ్స్

# ,స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయించాలని సి ఐ సతీశ్ రెడ్డికి వినతిపత్రం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్: 23




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం కొత్తపల్లి పాఠశాల రోడ్డు పక్కనే ఉండడం వలన, ఇక్కడ ఎటువంటి స్కూలుజోన్ బోర్డ్స్ గానీ, స్పీడ్ బ్రేకర్స్ గానీ,స్టాప్, గో స్లో, సైన్ బోర్డ్స్ గానీ లేకపోవడం వలన ఎక్కువ ప్రమాదాలకు ఆస్కారం ఉంది. కాబట్టి పాఠశాలకు వచ్చే విద్యార్థులు నిర్భయంగా బడికి రావడానికి అవసరమైన రోడ్డు భద్రతా చర్యలు తీస్కొని బడి అభివృద్ధి కి సహకరించాలని కోరుతూ మనవీ పత్రం ఇవ్వడం మరియు సతీష్ రెడ్డి నూతనంగా సి ఐ గా బాధ్యతలు చేపట్టినందుకు పచ్చని కానుకతో శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



# జ్యూట్ జనపనార ఉత్పత్తుల ప్రదర్శన

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

పర్యావరణ పరిరక్షించండి ప్లాస్టిక్ ని బ్యాన్ చేయండి 21 రకాల క్యాన్సర్ వ్యాధులు అరికట్టండి చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో జ్యూట్ బ్యాగుల జ్యూట్ జనపనార ఉత్పత్తుల ప్రదర్శన 21 రకాల క్యాన్సర్ వ్యాధులు అరికట్టాలని ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని దాని పర్యావరణం జూట్ బ్యాగులు పేపర్ బ్యాగులు క్లాత్ బ్యాగ్స్ వాడాలని పెరి కె ఫౌండేషన్ చైర్మన్ పెరి కె వరప్రసాదరావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జ్యూట్ బాక్స్ డిస్ప్లే కార్యక్రమాన్ని పెరి కె ఫౌండేషన్ చైర్మన్ పెరికె వరప్రసాదరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఇటీవల ఎస్బిఐ వారు జ్యూట్ బాక్స్ నేర్పించిన మహిళలకు పర్యావరణ పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో బోయ రమేష్ బోయ ప్రవీణ్ మనీ ఎంటర్ప్రైజెస్ ఎండి శైలజ శోభ సంపూర్ణ పాల్గొన్నారు.



# వరంగల్ కలెక్టర్ కు వినతిపత్రం

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

ఎంజీఎం వరంగల్ హాస్పిటల్ లో అనార్హతతో డిఐసి మేనేజర్ మెరుగు అనిల్ కుమార్ ను విధుల నుండి తొలగించగలరని కోరుతూ తగు చర్య నిమిత్తం తగిన విద్యార్హత లేని అనర్హత విధులు నిర్వహిస్తున్న మెరుగు అనిల్ కుమార్ డిస్టిక్ ఎర్లీ ఇన్వెన్షన్ సెంటర్ మేనేజర్ ను తక్షణమే విధుల నుండి తొలగించి జిల్లా డిస్టిక్ సెలక్షన్ కమిటీ ద్వారా అన్ని అర్హతలు ఉన్నా అభ్యర్థులను నియమించగలరని కోరుతూ డిఎంహెచ్ఓ వరంగల్ ఇతని అనర్హత తెలిసి ఇతని అవినీతికి సహకరిస్తున్నాడు ఉద్యోగం నుండి తొలగించకుండా కొనసాగిస్తున్నారు.ఇతనికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ కు విముక్త చిరుతల పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కన్నాల రవికుమార్ కమిటీ ద్వారా విజ్ఞప్తి చేసినాము.ఈ కార్యక్రమంలో నాయకులు చేతరాజు సుమన్ బాబు,శివ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ 10 వ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం రోజున చౌటుప్పల మున్సిపాలిటీ లోని వలిగొండ రోడ్డులో గల లయన్స్ భవన్ నందు నూతన ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ మల్టిపుల్ చైర్పర్సన్ తీగల మోహన్ రావు విచ్చేసి మాట్లాడుతూ.లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థలోనే 210 దేశాలలో ఏర్పాటు చేసుకొని ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయలను సేకరించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థ అని అన్నారు.రెండవ వైస్ డిస్టిక్ గవర్నర్ కోడె సతీష్ కుమార్ క్లబ్బు లో నూతనంగా చేరినటువంటి సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. మొదటి వాయిస్ డిస్టిక్ గవర్నర్ కె.వి ప్రసాద్ ఈ సంవత్సర క్లబ్ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఏర్పడి పది సంవత్సరాలుగా చౌటుప్పల మండలంలో లక్షల రూపాయలతోటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని అన్నారు. అదేవిధంగా క్లబ్ సభ్యుల సహకారంతోటి ఉచిత కంటి ఆసుపత్రిని నిర్మించుకొని వందల మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ జిల్లా నాయకులు చెరుపల్లి నరసింహ,సత్యనారాయణ, రవీంద్రావు,నూతన అధ్యక్షులుగా తీరందాస్ జగన్నాథ్,కార్యదర్శి పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్య,నూతన కమిటీ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, మొగుదాల రమేష్ గౌడ్,గోశిక కరుణాకర్,నాంపల్లి రమేష్, పోలోజు శ్రీనివాస చారి,ఉప్పు ఆంజనేయులు,కాసుల వెంకటేశం,కటకం ప్రశాంత్, కొసనం రాంరెడ్డి,శ్రీనివాస ప్రసాద్,చింతల తిరుమలరెడ్డి, భాస్కర్ రెడ్డి,వేముల నరసింహ,కామిశెట్టి భాస్కర్, గోవర్ధన్ రెడ్డి,బత్తిని రఘు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## గాగిళ్లాపూర్ గ్రామం లో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు

# నోటు పుస్తకాల మరియు పాఠ్యపుస్తకాల పంపిణీ

ప్రజాగొంతుక న్యూస్ / మద్దూరు మండలం (ఏలూరి , బాలకృష్ణ)

వేసవి సెలవుల అనంతరం జూన్ 12వ తేదీ నుండి పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యాయి,ఈ నేపథ్యంలోమద్దూరు మండలం గాగిళ్ళాపురం గ్రామంలోఎంపీ యూ పీ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు %జూ=% ఫండ్స్ తో “శ్రీ షిరిడీ సాయిబాబా టెంపుల్ ట్రస్ట్” ద్వారా శ్రీ తౌటి భూమయ్య గారు నోటు పుస్తకాలు, మరియు %ాఖ+ ఒ ఖఖ+% విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు మరియు ఒకటవ రెండవ తరగతుల విద్యార్థులకు %జుఃూ% పాఠ్య పుస్తకాలను అందించడం జరిగింది,ఈ కార్యక్రమం లో పాఠ్యపుస్తకాలను సంబంధిత గౌరవ మద్దూరు మండల ఎంపిడిఓ రామ్ మోహన్ రావు గారి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో గారు మాట్లాడుతూఎం పి యు పి ఎస్ గాగిళ్ళాపూర్ పాఠశాలలో ఉన్నటువంటి సదుపాయాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు,అదేవిధంగా ద్రవ్య నిరోధక వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వాటికి వ్యతిరేకంగా అవగాహన కల్పించారు,తదనంతరం పాఠశాల ఆవరణంలో ఎంపిడిఓ గారు మొక్కను నాటుతు పర్యావరణాన్ని కాపాడాలంటే పచ్చని చెట్లను పెంచాలని సూచించారు,ఆహ్వానించగానే విచ్చేసినటువంటి ఎంపిడిఓ గారికి ఉపాధ్యాయ బృందం వారు మార్యాధ పూర్వకంగా శాలువాతో సన్మానం చెయ్యడం జరిగింది,ఈ కార్యక్రమంలోగ్రామ పంచాయితీ సెక్రటరీ రజియా గారు , అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ గుంటిపల్లి కనుకవ్వ గారు ,మరియుజిఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హరిప్రసాద్ గారు ,సరళ గారు, అనురాధ గారు, శిరీష గారు,వెంకట్ రాజు గారు, బాలరాజు గారు, రవితేజ గారు, చంద్రకళ గారు తదితరులుపాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## మహిళా మంత్రి కొండా సురేఖ పై చిన్న చూపు చూస్తే ఊరుకోం

–వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

వరంగల్ తూర్పు 41వ డివిజన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకుబ్ మాట్లాడుతూ....మహిళా మంత్రి కొండా సురేఖని ఉద్దేశించి వరంగల్ జిల్లాకు చెందిన కొంతమంది ఎమ్మెల్యేలు ఆమె పనితీరు పై కామెంట్లు చేయడం చాలా సిగ్గుచేటు అన్నారు.మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా పనిచేసిన కొండా సురేఖ ప్రతి గ్రామానికి సిసి రోడ్లు,గ్రామపంచాయతీ కార్యాలయాలు,రోడ్లు ఇతర ఇతర అభివృద్ధి పనులకు పెద్ద మొత్తంలో నిధులను మంజూరు చేశారని గుర్తు చేశారు.కేవలం మహిళ మంత్రి కావడంతో కొంతమంది అగ్ర కుల నాయకులు ఆమెపై కావాలని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా మంత్రి కొండా సురేఖ పై చెడు ప్రచారాలు ఆపకపోతే తెలంగాణ సమాజం మొత్తం ఏకతాటి పైకి వచ్చి పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతామని హెచ్చరించారు.కొంతమంది కుల అహంకార నాయకుల వలన కాంగ్రెస్ పార్టీకి కూడా చెడ్డపేరు వస్తుందని అన్నారు.అగ్రకుల నాయకులకు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నిత్యం ప్రజలసేవలో రాయల్ యూత్ చౌటుప్పల్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని రత్నగర్ కి చెందిన ఎస్ డి షబ్బీర్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని చౌటుప్పల్ బంగారిగడ్డలోని రాయల్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు వారికి వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 రూ. ఆర్థిక సహాయం సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా రాయల్ యూత్ అధ్యక్షులు మహ్మద్ యునుస్ మాట్లాడుతూ..పేద మైనార్టీ వర్గానికి చెందిన ఎస్ డి షబ్బీర్ ఆటో నడుపుతూ జీవనం కోనసాగిస్తూనట్లు తెలిపారు.అనారోగ్య సమస్యతో బాధపడుతున్న కారణంగా అతని అండనిలిచినందుకు రాయల్ యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులలో పేదవాళ్ళకి ఇలాంటి ఇబ్బంది ఉన్న మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ సమీరుద్దీన్, మహ్మద్ ఇమ్రాన్, సయ్యద్ అమీరుద్దీన్, మహ్మద్ ఇస్మాయిల్, మహ్మద్ హాషమ్ ఖురేషి,మహ్మద్ ఫర్దిన్,మహ్మద్ జానీ,మహ్మద్ అక్బర్, మహ్మద్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకోసం 11కోట్ల 11లక్షల 11వేలరామనామాలతోఅభిషేకం

ప్రజా గొంతుక గజ్వేల్



ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రతి రైతు ఆనందంగా ఉండాలని కోరుతూ శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద సోమవారం నాడు భక్తులు లిఖించిన 11కోట్ల, 11లక్షల, 11వేల లిఖిత అమృత శ్రీరామ నామాలతో సీతారాములకు ప్రత్యేకంగా అభిషేకించి పూజించారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసినట్లయితే పంటలు పండుతాయన్నారు. దీని ఆధారంగా వ్యవసాయం ముందుకు సాగుతుందన్నారు. దేశానికి రైతే వెన్నుముఖ. అలాంటి రైతు సుఖంగా జీవించకుంటే పరిపాలన కూడా ఆస్థవ్యస్థంగా మారుతుందన్నారు.

## ఉపాధ్యాయురాలిని సన్మానించిన గ్రామస్తులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 23:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,దంతాన్ పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు కవిత వినూత్న బోధనలో రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయి కి వెళ్తున్నందుకు వారికీ గ్రామ ప్రజలు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కన్నారం దుర్గేష్, ఉప సర్పంచ్ నాగేశ్వర్రావు, ఉపాధ్యాయులు సత్యం మరియు యువకులు పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ప్లానింగ్) కొత్తగూడెం ఏరియాలో పర్యటన

ప్రజా గొంతుక న్యూస్ జూన్ 23/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ %డ% ప్లానింగ్) శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు ఈరోజు కొత్తగూడెం ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన నూతన ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించడంతో పాటు, బొగ్గు ఉత్పత్తి, రవాణా పనులపై అధికారులకు కీలక సూచనలు చేశారు.ముందుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయానికి చేరుకున్న వెంకటేశ్వర్లు కి, జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజుతో పాటు వివిధ విభాగాల అధిపతులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం డైరెక్టర్ నూతనంగా అనుమతులు పొందిన వీకేఓసి ఉపరితల గని సర్వే మ్యాపులను సంబంధిత జికేఓసి ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీ రమేష్తో కలిసి తనిఖీ చేశారు. ఆ తరువాత రైల్వే సైడింగ్ పనులను సమీక్షించారు. అనంతరం వారు వీకేఓసి సి.హెచ్.పి (కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్) కోసం స్థల పరిశీలన చేసి, పనుల పురోగతిని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజుతో కలిసి సంబంధిత అధికారులతో పరిశీలించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ రోజువారీ బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబీ బ్లాస్టింగ్, లోడింగ్ పనుల వివరాలను జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజును అడిగి తెలుసుకున్నారు.అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ, నూతనంగా అనుమతులు పొందిన వీకేఓసి బొగ్గు ఉత్పత్తి ప్రారంభ పనులను ఆలస్యం చేయకూడదని, ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను భద్రతా ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యల గురించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజువారీ లక్ష్యాలను అధిగమించి, రవాణాకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే బొగ్గు నాణ్యత సామర్థ్యాన్ని పెంచేలా చూడాలని జీఎం గారితో పాటు సంబంధిత అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గారితో పాటు కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలేం రాజు, జీఎం (సివిల్) వెంకటేశ్వర్లు, ఏజీఎం (సివిల్) శ్రీ సి.హెచ్. రామకృష్ణ, జికేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. రమేష్, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి. తౌరియా, ఏరియా సెక్యూరిటీ అధికారి యూ. అభిలాష్తో పాటు ఇతర అధికారులు, సర్వే సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

కాంగ్రెస్ తోనే పేదలకు న్యాయం మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్దన్ రెడ్డి

వలిగొండ జూన్ 23 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ చిట్టేడి. జనార్దన్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంలోనే న్యాయం జరుగుతుందన్నారు సంక్షేమ పథకాలు ఏమైనా పేద ప్రజలకు భరోసానిచ్చే కార్యక్రమాలు ఏది చేయాలన్నా అది ఒక కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఆయన అన్నారు మండలంలోని అన్ని గ్రామాలలో ఇండ్లు రానటువంటి పేద ప్రజలు ఎవరైనా సరే అధైర్యపడవద్దని ప్రతి ఒక్కరికి ఇండ్లు సంక్షేమ పథకాలు వస్తాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ జినుకల దానయ్య.మాజీ ఎంపీటీసీ బైకాని ముత్యాలు. చిలకమర్రి కనకాచారి ఆవుల స్వామి రెబ్బ సత్యనారాయణ నిమ్మల రవికుమార్ బండి రవికుమార్ చిట్టీడి శ్రీనివాస్ రెడ్డి జక్కడి రామిరెడ్డి జింకల అశోక్ బత్తిని నగేష్ పెద్దింటి రంగారెడ్డి పండాల కృష్ణ చిలకమర్రి రాము లక్ష్మణ్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక పోరాటాలకు కర్తవ్యబద్ధుడిగా మళ్లీ నర్రగిరి

సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శిగా మూడోసారి ఏకగ్రీవంగా ఎంపిక

రాష్ట్ర నేతలకు కృతజ్ఞతలు... ప్రజల పక్షాన అసలైన ఉద్యమం సాగిస్తానన్న నర్రగిరి



శంషాబాద్, జూన్ 23 (ప్రజా గొంతుక):శ్రమజీవుల సమస్యలపై నిబద్ధత, పేదల కోసం నిర్వహించిన నిరంతర ఉద్యమాలకు గుర్తింపుగా శంషాబాద్ సిపిఐ మండల కార్యదర్శిగా నర్రగిరిని మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. సిపిఐ నాల్గవ మండల మహాసభల సందర్భంగా నిర్వహించిన ఈ ఎన్నికలలో పార్టీ కార్యకర్తలు ఏకగ్రీవంగా ఆయనకు మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ నర్రగిరి కీలక వ్యాఖ్యలు చేశారు.ఇది నాపై పార్టీ పెట్టిన అపార నమ్మకానికి నిదర్శనం. గతంలో చేపట్టిన కార్మిక, కర్షక సమస్యలపై చేసిన పోరాటాల ఫలితంగా నాకు మళ్లీ ఈ బాధ్యత లభించింది. దీన్ని మరింత బాధ్యతగా తీసుకుని నిరంతరంగా ప్రజల పక్షాన నిలుస్తా" అని పేర్కొన్నారు."కార్మికుల హక్కుల పరిరక్షణ, పేదలకు మౌలిక సదుపాయాల కల్పన, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కార్యాచరణతో ముందుకు సాగుతాను. ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచుతూ శ్రమజీవులకు న్యాయం జరగేలా చూస్తాను" అని నర్రగిరి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి నాయకులు.సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య,రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటిపర్వతాలు,తదితరులకు నర్రగిరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మహాసభలో పాల్గొన్న సిపిఐ నాయకులు, కార్యకర్తలు నర్రగిరికి శుభాకాంక్షలు తెలియజేశారు. నర్రగిరి నాయకత్వం కింద కార్మిక, కర్షకుల ఉద్యమం మరింత ఉజ్వలంగా సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి...

ప్రజాగొంతుక (పాపన్నపేట జూన్ 23)



పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.ఏఎస్సై తుక్కయ్య కథనం మేరకు వివరాలు...గ్రామానికి చెందిన చింతకుంట గంగయ్య(46) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఇటీవల కొంతకాలంగా ప్రతి నిత్యం మద్యం సేవిస్తున్నాడు.ఈనెల 15న సాయంత్రం మద్యం సేవించి ఇంటికి వచ్చాడు.రోజు మద్యం సేవిస్తే ఎలా అని భార్య అనడంతో మనస్తాపం చెందిన అతను అదే రోజు మద్యంలో పురుగు మందు కలిపి సేవించాడు.ఇంటికి వచ్చి వాంతులు చేసుకున్నాడు.ఇంట్లో వారు అడిగిన ఏమీ చెప్పలేదు.ఈనెల 19న చికిత్స నిమిత్తం మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.కూతురు భవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మంగళవారం 24 జూన్ 2025

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## పదవ తరగతి మండల టాపర్లకు ప్రోత్సాహక నగదు

## రూ.30000 లను అందజేసిన శేషంపల్లి నర్సింహులు

ప్రజా గొంతుక ప్రతినిధి/మల్దకల్



నేడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ మండలం నందు జరిగిన మండల స్థాయి పదవ తరగతి టాపర్లకు జరిగిన సన్మాన కార్యక్రమం నందు విద్యాభిలాషి శ్రీ శేషంపల్లి నరసింహులు మాట్లాడుతూ తను ఉన్నత చదువులు చదువుకోలేదని, విద్యార్థిని విద్యార్థులు తమ చదువులను పదవ తరగతితో ఆపకుండా ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. అందుకొరకే 10వ తరగతిలో మండల మండల స్థాయి టాపర్ లకు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ప్రోత్సాహక బహుమతులు ఇస్తున్నానని ,ఈ ప్రోత్సాహక నగదును విద్యార్థులు తమ ఉన్నత చదువులకు ఉపయోగించుకోవాలని కోరారు. అలాగే విద్యాప్రదాత శేషంపల్లి నర్సింహులు చేతులమీదుగా పదవ తరగతి మండల స్థాయి టాపర్లకు రు.30000/- నగదు పారితోషకాలు పంపిణీ చేయడం జరిగింది మరియు వారి తల్లిదండ్రులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులను నగదు పారితోషికం అందజేసి వారి తదుపరి చదువులకు ప్రోత్సహిస్తున్న శేషంపల్లి నర్సింహులును పాఠశాల తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. మల్దకల్ మండల టాపర్ అఖిల్, సాయి కిరణ్ రెడ్డి లకు మొదటి బహుమతి 5వేల రూపాయలు చొప్పున,రెండో బహుమతి శివ,ఎల్క రవిలకు 4వేల చొప్పున, మూడో బహుమతి అరుణ్ కుమార్,శివ ప్రసాద్, అభిషేక్, సానియా బేగం లకు రు.3000 లో చొప్పున అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సురేష్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నరేష్ , రమేష్ , మహేష్, రేణుక , రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ బాలరాజు గారు, రిటైర్డ్ హెల్త్ ఆఫీసర్ నారాయణ రెడ్డి గారు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, రాజేశ్వర్ రెడ్డి,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవులకు మంత్రి పదవి ఇవ్వండి

- జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




తెలంగాణ రాష్ట్రంలో40 లక్షల మంది ఉన్న యాదవ కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.సోమవారం జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ పిలుపుమేరకు గొల్ల కురుమలకు మంత్రి పదవితో పాటు 3 ఎమ్మెల్సీలు 6 కార్పొరేషన్ పదవులు కేటాయించాలని,పీసీసీలో సముచితస్థానం కల్పించాలని తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయమైన గాంధీభవన్ ముందు శాంతియుతంగా నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ యాదవ గొల్ల కురుమలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని నామినేటెడ్ పదవులలో గొల్ల కురుమలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.గొర్రెలు, మేకలకు వైద్య సదుపాయం, బీమా సదుపాయం కల్పించాలని కోరారు.తమ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇచ్చేంతవరకు ఈ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. నా యొక్క పిలుపుమేరకు చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి యాదవ కుల బాంధవులు ఈ నిరసన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ యొక్క నిరసన కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండలం నుండి వెళ్లిన యాదవులు యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి మార్గం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎరసాని సతీష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు గజ్జి పాండు యాదవ్, ఎర్రగోని మల్లేష్ యాదవ్, జాల అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల

## నుండి 21 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్.పి. డి.వి. శ్రీనివాస రావు ఐ.పి.ఎస్.

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జూన్ 23)



సోమవారం రోజు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి.డి.వి. శ్రీనివాస రావు ఐ.పి.ఎస్. ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి. డి. వి. శ్రీనివాస రావు ఐ.పి.ఎస్. తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## అధికారులుజవాబీదారుగాపనిచేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జూన్ 23)



అధికారులు జవాబీదారుగా విధులు నిర్వహించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి కలెక్టర్ , అదనపు కలెక్టర్ నగేష్ , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలని , ప్రజావాణిలో మొత్తం 119 దరఖాస్తు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలం కషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తులు రెవెన్యూ భూ సమస్యలకు సంబంధించి-50, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు,- 20, పింఛన్లు -03, ఎంప్లాయిమెంట్ -05, ఇతర సమస్యలు -41 మొత్తం 119 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది.ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారు ఎంతటి వారైనా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి

ఎల్ హెచ్ పి ఎస్ భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీఎంసీజిల్లా మెంబర్ గోవింద్ నాయక్ ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, పరిధిలోని కుల్కచర్ల మండలంలోని పుట్టపహాడ్ గ్రామంలో శనివారం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాని గుర్తు తిలియని వ్యక్తులు ధ్వంసం చేయడం జరిగింది ఈ విషయం పై ఎల్ హెచ్ పి ఎస్ భారత్ ముక్తి మోర్చా కమిటీ తి వ్రంగా ఖండిస్తూ పోలీసులు ఈ ఘటనను సుమోటో గా స్వికరించి విగ్రహాని ధ్వంసం చేసిన వాళ్ళు ఎవరైనా పోలీసులు ఇన్వెస్టిగేషన్ చేసి ఎంతటి వారైనా నిందితులను పట్టుకొని అరెస్టు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి జిల్లాలో ఇలాంటి ఘటనలు జరుగకుండా ఉండాలి అంటే పౌర హక్కుల దినోత్సవం ప్రతి నేల చివరి వారం ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రతి తహసీల్దార్ ఎస్ ఐ స్థాయి ఆఫీసర్ లు చట్టల పైన అవగాహనా జరుపలి గ్రామాలలో అప్పుడే ఇలాంటి ఘటనాలు జరుగవు చట్టల పై అవగాహన చెయ్యడంలో ప్రభుత్వ అధికారులు విఫలం అవుతున్నారు జిల్లాలో పౌర హక్కుల దినం నిర్వహించడం లేదు అని అన్నారు.

## డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కృషిచేయాలి: పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్

- 100 మొక్కలు నాటిన పోత్కపల్లి విద్యార్థులు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం







విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పోత్కపల్లి ఎస్సై దీకొండ, రమేష్ సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా (హెల్త్ యువర్ మైండ్ - ప్లాంట్ ఏ ట్రీ - సే నో టూ డ్రగ్స్) అనే నినాదం తో సోమవారంపొత్కపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులతో కలిసి ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో 100 మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,, గంజాయి మత్తుపదార్థాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన మరియు పిల్లలతో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ,, విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. మీ చుట్టూ ప్రక్కల ప్రాంతం లో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే పోలీస్ దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం అందించిన వివరణ గోపిగా ఉంచబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై దీకొండ, రమేష్ ఏఎస్ఐ లక్ష్మీరాజం, రైటర్ కె, రాజు, కానిస్టేబుల్స్ రాజేందర్, శివ శంకర్,రాము, రజిత, ధనలక్ష్మి, ఉపాధ్యాయులు అమృత కిషోర్,ఇట్టం శ్రీనివాస్,హరికృష్ణ,రవి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## వ్యవసాయ శాఖ అధికారులతో రివ్యూ మీటింగ్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 23 :

మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని రైతు వేదిక నందు నర్సాపూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఇంచార్జ్ గా విధులు నిర్వహిస్తున్న గంగమల్లు సోమవారం రోజున నర్సాపూర్ డివిజన్ పరిధిలో గల నాలుగు మండలాలు నర్సాపూర్, శివంపేట,తూప్రాన్, మనోహరాబాద్ మండలంలోని అందరూ మండల అగ్రికల్చర్ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు ఆత్మ అధికారులు సోమవారం జరిగినటువంటి రివ్యూ మీటింగ్ కి హాజరు అవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలోనీ అంశాలు కేంద్ర ప్రభుత్వం యొక్క రైతు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాల్సిందిగా మరియు దానితో పాటు పీఎం కిసాన్ కి సంబంధించిన ఈకేవైసీ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించడం జరిగింది అలాగే వ్యవసాయ శాఖలో చేపడుతున్న శాఖ పరమైన పథకాలను గురించి కూడా చర్చించడం జరిగిందిరేపు జరగబోయే వీడియో కాన్ఫరెన్స్ కి రైతులను పెద్ద సంఖ్యలో హాజరు అయ్యేలా ఆ వీడియో కాన్ఫరెన్స్ ప్రతి ఒక్క రైతుకు ఉపయోగ పడేవిధంగా అందరూ కూడా దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 24 జూన్ 2025



# మందుల తప్పిదంతో అనారోగ్యం పాలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 23 :

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత ఐదు రోజుల క్రిందట శివంపేట మండల కేంద్రానికి చెందిన  అనురాధ కు ఆమెకు ఇచ్చే టాబ్లెట్లకు ఒక రకం, కాకుండా వేరే రకం ఫార్మా ట్రస్ట్ విజయ  ఇవ్వడంతో కండ్ల మంటలు, శరీరం దురద వంటి సంఘటనలు ఎదురవడం జరిగింది. ఈ విషయంపై ఫార్మాటెస్ట్ విజయాను ,అనురాధ కుటుంబ సభ్యులు వచ్చి నిలదీయగా అలవాటులో పొరపాటుగా ఇచ్చానని సమాధానం చెప్పడం జరిగింది. ఇలాంటి సంఘటనలు పునర్వృతం కాకుండా జిల్లా ఆరోగ్యశాఖ అధికారి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు,ప్రజలు కోరుకుంటున్నారు.



# రైతులందరికీ రైతు భరోసా..

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు నిధులు  విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి రైతుల తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు.బండారు నరసింహారావుచైర్మన్ మార్కెట్ కమిటీ మధిర మరియు పాలకవర్గం.దేశ చరిత్రలో ఏనాడు,ఏ ప్రభుత్వం చేయని విధంగా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తోమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేయడం  పట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మరియు పాలకవర్గం  తరుపున హార్షం వ్యక్తం చేస్తున్నాం సరైన సమయంలో సాగు పెట్టుబడి సహాయం అందించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు. ఈ విషయమై ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి డైరెక్టర్ అద్దంకి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెమింగ్ లబోర్టోరీస్ సహకారంతో కంప్యూటర్ ల్యాబ్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 23 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం,నవాబ్ పేట లోని మండల పరిషత్ అప్పర్ ప్రైమర్ పాఠశాలలో ఫ్లెమింగ్ లబోర్టోరీస్ లిమిటెడ్ నవాబుపేట వారి సహకారంతో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించడం జరిగింది.అలాగే సుమారు 120 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ కిట్స్ అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె.బుచ్చనాయక్,ఫ్లెమింగ్ లబోర్టోరీస్ లిమిటెడ్ ప్రతినిధులు రాంకుమార్,రాజేంద్ర ప్రసాద్,కాంప్లెక్స్ హెచ్ యం.విజయలక్ష్మి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.బాబా, ఎస్సీ కాలనీ ప్రధానోపాధ్యాయులు సుందరి,అనిల్ కుమార్ రెడ్డి,నర్సాగౌడ్,రామచంద్ర రెడ్డి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# యువత బాధ్యతాయుత జీవితానికి అడుగులు వేయాలి

– మిషన్ పరివర్తన్ లో టూ టౌన్ పోలీసుల చైతన్య కార్యక్రమం(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్: 23




నల్లగొండ, జూన్ 23, 2025 రోజున మిషన్ పరివర్తన్ కార్యక్రమం క్రింద నల్లగొండ టూ టౌన్ పోలీసులు విద్యార్థులలో మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తూ, పర్యావరణ పరిరక్షణపై చైతన్యం నింపే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారు. టూ టౌన్ పరిధిలోని అక్షర పాఠశాల మరియు రామగిరి ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్‌లలో మొక్కలు నాటి, అనంతరం విద్యార్థులతో చర్చా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా  టూ టౌన్ సీఐ రాఘవులు  మాట్లాడుతూ ఇవాళ మత్తు పదార్థాలు మన యువతను మౌనంగా నాశనం చేస్తున్నాయి. విద్యార్థి దశలోనే సరైన మార్గనిర్దేశనం అవసరం. మీ జీవితాన్ని మద్యపానానికి కాదు, మానవతకు అంకితం చేయండి. ప్రతి మొక్కను నాటి రక్షించడం లాగే, మీ భవిష్యత్తుని కాపాడుకోవాలంటే మత్తు దురాచారాల నుంచి దూరంగా ఉండాలి అని చెప్పారు.అదేవిధంగా ఎస్సై సైదులు , మాట్లాడుతూ మీరు మత్తులో మునిగిపోవాలనుకుంటే మీ కలలన్నీ కరిగిపోతాయి. మానసిక ధైర్యం, శారీరక ఆరోగ్యం మీరు చెరిపేసుకోవద్దు. విద్యార్థి దశను విలువైనదిగా మార్చుకునేందుకు మంచిని అనుసరించండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జైకర్,ఏఎస్ఐ శ్రీధర్, హెడ్ కానిస్టేబుళ్లు బాలకోటి, వెంకన్న, సతీష్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలోజు నాగేంద్ర చారి పాఠశాల సిబ్బంది రామగిరి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త భీమనపల్లి శ్రీకాంత్, యలిజాల నరసింహ, పాఠశాలల యాజమాన్యం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి పాండురంగారెడ్డి

స్థానిక సంస్థలు దగ్గర పడుతున్న సందర్భంగా.. నియోజకవర్గంలో కమిటీల ఏర్పాటుకు రంగం సిద్ధం
రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పటి పాండు రంగారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



ఎఐసిసి ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గంలో అడుగులు ముందుకు వేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం డీసీసీ అధ్యక్ష పదవి మినహాయించి మిగిలిన కమిటీలన్ని దాదాపుగా రద్దు అయ్యాయి. పార్టీ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లి.. పార్టీని మరింత బలోపేతం చేయాలన్న పిసిసి ఆదేశం మేరకు, పార్టీ సంస్థాగత ఎన్నికల పరివేక్షకుల సూచనలతో మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కె.ఎల్.అర్ సమన్వయంతో నియోజకవర్గంలో కమిటీల ఏర్పాటుకు కాంగ్రెస్ సిద్ధం అవుతోంది. అందులో బాగంగా నేడు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, పార్టీ కంస్టర్ కన్వీనర్ కంబాల పల్లి మదన్ పాల్ రెడ్డి,కోఆర్డినేటర్ యుగంధర్ గౌడ్, సభ్యులు బండ వేణుగోపాల్, యాదయ్య ముదిరాజ్,జాపాల బలరామ్,శ్రీనివాస్ కురుమ,జ్ఞానేశ్వర్ చారీ, ఏకుల మహేందర్ తదితరులు మహేశ్వరం మండలంలోని పోరండ్ల,కోళ్ళపడుకల్, లిల్లిపూర్,గట్టుపల్లి,పడుమటి తండ గ్రామలలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి గ్రామాలలో ప్రజా ప్రభుత్వం చేస్తన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై స్థానిక ప్రజలకు వున్న అవగాహనను స్థానిక కాంగ్రెస్ నాయకులతో అడిగి తెలుసుకున్నారు.ధన్యవాదములతో...



# రోహింగ్యాలను వెంటనే అరెస్టు చేయాలి శివసేన

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లాల్లో రోహింగ్యాలు ఆధార్ కార్డు లేకుండా కొన్ని ప్రార్ధన మందిరాలలో తలదాచుకొని ఉంటున్న సంఘవిద్రోహులను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని శివసేన రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాతరాజు వెంకటేష్,పూస శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం రోజున స్థానిక ఏసీపీ చౌటుప్పల్ పటోళ్ల మధుసూదన్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ పాకిస్తాన్ తో యుద్ధం జరిగిన సమయం నుండి నేటి వరకు అక్కడక్కడ ప్రార్థన మందిరాలలో ఉండి సంఘవిద్రోహులు ఉన్నారని దేశభక్తులు కూడా గమనించాలని దేశభక్తులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాంపాక మహేష్ కుమార్ గంధమల్ల ముత్యాలు కార్యాలయ ప్రముఖ అన్నెబోయిన శివ హైదరాబాద్ నగర అధ్యక్షులు వేటి గణేష్ ప్రధాన కార్యదర్శి అత్రేపు వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ స్తంభాలను వెంటనే మార్చాలి

-ఎమ్మెల్యే కెపి.వివేకానంద  ప్రజా గొంతుక గాజులరామారం



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజుల రామారం డివిజన్ గాజుల రామారం గ్రామ చౌరస్తాలో రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు అడ్డంగా ఉండి ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ స్తంభాలను బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే మౌలిక వసతులు, రవాణా వ్యవస్థలు అత్యంత కీలకమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా షాపూర్ నగర్ ఉషోదయ టవర్స్ చౌరస్తా, కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తా లతో పాటు గాజుల రామారం చౌరస్తాలను అభివృద్ధి పరిచామని అన్నారు.రోడ్డు విస్తరణ పనులు పూర్తయిన విద్యుత్ అధికారులను రోడ్డుపక్కకు స్తంభాలను మార్చకపోవడంపై అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడిన రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉండి అనేక ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ స్తంభాలను వెంటనే పక్కకు మార్చాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు ఎం.లక్ష్మణ్, పి.యాదగిరి యాదవ్, పెంటయ్య, శివయ్య, గోవర్ధన్, సురేష్,పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సాయి బాబా, చెట్ల వెంకటేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, వాహిద్, గోవర్ధన్ రెడ్డి, శివా నాయక్, ఆసిఫ్, చంద్ర గౌడ్, ప్రసాద్, జునైద్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్.
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

కుల్కచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలో గుర్తుతెలియని దుండగులు భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం సిగ్గు చేటని భారతీయ జనతా పార్టీ బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఈ దుండగులను వెంటానే శిక్షించాలని నిరసన వ్యక్తం చేస్తూ,పుట్టపహాడ్ గ్రామం నుండి కుల్కచర్ల వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగింది.దేశానికే దిక్సూచి అయిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు.మరోసారి ఇలాంటి చర్య పునరావృత్తం కాకుండా దుండగులను కఠినంగా శిక్షించాలని పోలీస్ వారిని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి దిశా కమిటీ మెంబర్ జానకిరామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్,చంద్రలింగం,సందని బిచ్చయ్య,మండల ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్,ఓబీసీ మోర్చా చలివేంద్రం మహేష్, మండల కోశాధికారి కాటన్ పల్లి ప్రవీణ్,కార్యదర్శి రామచంద్రయ్య, బెందురు అంజి,హన్మంతు,బైకాడి వెంకటేష్,ప్రశాంత్,శివ,శ్రీను, సంతోష్, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ బ్యాండ్ ట్రైనింగ్ లో మెదక్ జిల్లా రెండవ స్థానం

అభినందినిచ్చిన జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్
ప్రజా గొంతుక (మెదక్ ప్రతి నిది జూన్ 23)





సోమవారం రోజు జిల్లా పోలీస్ కార్యలయం లో పోలీస్ బ్యాండ్ ట్రైనింగ్ లో మెదక్ జిల్లా రెండవ స్థానం పొందిన దుకు సిబందిని అభినందనదిచడం జరిగిందిఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఫిబ్రవరి 5 తేదీన ప్రారంభం అయ్యి జూన్ 20 వ తేదీన జరిగిన పస్సింగ్ అవుట్ పరేడ్ లో బాగంగా మెదక్ జిల్లా 2 వ స్థానం పొందడం జరిగింది. అతి తక్కువ సమయం లో మంచి శిక్షణ పొంది అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రెండవ స్థానం పొందినందుకు గాను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డు మంజూరు చేశారు.భవిష్యత్తులో జరిగిబోయే పోలీస్ డ్యూటీ మీట్ లో కూడా మంచి ప్రతిభ కనబరిచి అల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ కు సెలెక్ట్ కావాలని అన్నారు.రిఫ్రెష్ కోర్స్ లో బాగంగా మెదక్ జిల్లా కు చెందిన నార్కోటిక్ (డాగ్) జగిలానికి కూడా రెండవ స్థానం పొందనందుకు జిల్లా ఎస్పీ గారు అభినందించి రివార్డ్ మంజూరు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ. ఎస్ మహేందర్ మరియు ఆర్ ఐ లు రామ కృష్ణ మరియు. శైలందర్ మరియు ఆర్ఎసై నరేష్ మరియు సిబ్బంది పాల్గొన్నరు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికిభూమి పూజ.

హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 23 :

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ సాకారంతో శివంపేట మండలంలో గోమారం, బొజ్జ తాండ, తిఖ్యా తాండ, చిన్న గొట్టిముక్కల, గంగాయపల్లి, కొంతాన్ పల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ఇంటి పనులు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోమారం తాజా మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, పులిమామిడి నవీన్ గుప్త, పాక్స్ వైస్ ఛైర్మెన్ వేణుగోపాల్ రెడ్డి, మండల ముఖ్య నాయకుల, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని బలిదాన్ దివాస్ లో భాగంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆవరణలో బిజెపి మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో పాఠశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ ఘనపూర్ వెంకటయ్య గౌడ్,దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి చౌహన్,మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు,మాజీ సర్పంచ్ సౌమ్య వెంకట్ రాంరెడ్డి,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అఖండ భారతావని కోసం ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ అని అన్నారు.జాతీయ ఐక్యత,దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడిన మహానేత,విద్యావేత్త,ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సందని బిచ్చయ్య, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు చలివేంద్ర మహేష్,దళిత మోర్చా మండల నాయకులు బెందురు ఆంజనేయులు,మండల కోశాధికారి కాటనపల్లి ప్రవీణ్,మిద్దె హనుమంతు,ప్రశాంత్,బాయికాడి వెంకటేష్,శివ,సంతోష్ మరియు పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# చౌతుప్పల్ లో డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ మండల మరియు మున్సిపల్ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ ను డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అర్బన్ మిషన్ ద్వారా నిర్మించిన టౌన్ హాల్లో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 1901 జులై 6న జన్మించి స్వతంత్ర అనంతరం జమ్ము కాశ్మీర్ కు 370 ఆర్టికల్ ప్రత్యేక హెూదాను రద్దుచేసి భారతదేశంలో విలీనం చేయాలని నాటి ప్రధాని జవహర్ లాల్ మంత్రివర్గంలో ఉండి కాశ్మీర్ పర్యటన చేసిన సందర్భంగా అరెస్టు చేసి కాశ్మీర్ జైల్లో పెట్టారు.నాటే కాశ్మీర్ ప్రభుత్వం జైల్లో చిత్రహింసలకు గురిచేసి 1953 జూన్ 23 న జైల్లో చంపేశారు.ప్రముఖ న్యాయవాది,సామాజికవేత్త, రాజకీయ ప్రజ్ఞాశాలి దేశం కోసం పరితపించిన శ్యామప్రసాద్ కోరికను నరేంద్ర మోడీ 370 ఆర్టికల్ ను రద్దు చేశారు.డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ రూరల్ మిషన్ ద్వారా చౌటుప్పల్ మున్సిపాలిటీలో గత మూడు సంవత్సరాల క్రితం 15 కోట్ల రుపాయలు కేంద్ర విడుదల చేయగా ఒక కోటి రూపాయలతో చౌటుప్పల్ పట్టణంలో టౌన్ హాల్ నిర్మించి నేటి ప్రారంభోత్సవానికి నోచుకోలేదు.అందుకని అతని బలిదాన్ దివాసును ఇక్కడ నిర్వహించి త్వరలో ప్రారంభించి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరడం జరిగింది.డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా పైలాన్ పార్కులో ఉసిరి మొక్కను నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్,ఖైరంకొండ అశోక్,కడారి కల్పన, కంచర్ల గోవర్ధన్ రెడ్డి,కట్ట కృష్ణ,చినుకని మల్లేశం,కడారి ఐలయ్య,లింగారెడ్డి తోకల మహేందర్ రెడ్డి,వెంకటేశం, పబ్బు వంశీ,కడవేరు పాండు, గుండెబోయిన వేణు, నాగరాజు,గుండెపల్లి వెంకటరెడ్డి ఓరుగంటి భాను, రమాకాంత్,బద్దం రవీందర్, పబ్బు వంశీ,మందుల బీరప్ప తదితరులు పాల్గొన్నారు.



# బెస్ట్ అవైలబుల్ స్కూల్ ఎస్సీ సీ్స గ్రూపులో మిగిలి ఉన్న సీట్ల కొరకు...

కలెక్టర్ ని కలిసిన హెూలీయ దాసరి సంఘం,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 23 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సీ కులాలకు బెస్ట్ అవైలబుల్ స్కూల కు ఎస్సీ ఎ, ఎస్సీ బీ ఎస్ సి క్యాటగిరిగా సీట్లను పంచడం జరిగి నది అందులో ఎస్ సి గ్రూపు లో తక్కువ అప్లికేషన్లు పెట్టుకోవడం వలన సీట్లు మిగలడం జరిగినది. ఆ సీట్లను బ్యాక్ వార్డ్కింద పెట్టమని ఆ తరువాత ఎస్సి సి కి సంబంధించి విద్యాపరంగా వెనుకబడిన హెూలీయ దాసరులకు ఆ సీట్లను మళ్లీ కేటాయించాలని సబ్ కలెక్టర్ ని కోరిన గద్వాల జిల్లా అధ్యక్షులు ఉప్పు అంజి స్పందిం చిన సబ్ కలెక్టర్ గారు కచ్చితంగా ఇది పరిశీలించి హెూలీయ దాసరు లకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరి గింది ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు హెూలీయ దాసరి సంక్షేమ సంఘం సభ్యులు గద్వాల జిల్లా అధ్యక్షులు ఉప్పు అంజి జిల్లా కోశాధికారి ఉప్పు వీరన్న జిల్లా ఉపాధ్యక్షులు మద్ది జమన్న జిల్లా ఉపాధ్యక్షులు మద్ది విజయ్ జిల్లా సీనియర్ నాయకులు చిన్న కృష్ణ ఎస్సీ 57 ఉపకులాల అధ్యక్షులు ఆకుల రామచందర్ మండలం అధ్యక్షులు ప్రవీణ్ మండల ప్రధాన కార్యదర్శి చిన్నంశెట్టి వెంకటేష్ బొల్లు రాజశేఖర్ మద్ది బీసన్న పిన్నం వీరేష్ మద్ది బీషన్న ఈశ్వరయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిరి ధాన్యాల స్టాల్ కు విశేష స్పందన

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా గొంతుక (మెదక్ ప్రతి నిది జూన్ 23)





కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం శంకరంపేట మండలం ఇందిరా మహిళా శక్తి ద్వారా ఏర్పాటుచేసిన చిరు ధాన్యాల స్టాల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిరు ధాన్యాల ఆహారాన్ని ప్రజలు స్వీకరించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం మన సొంతమవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు,సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ప్రతి సోమవారం ఏర్పాటు చేస్తున్న చిరు ధాన్యాల స్టాల్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి శంకరంపేట మండలం మహిళ ద్వారా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన చిరు ధాన్యాల స్టాల్ సందర్శించడం జరిగిందని, బ్రాండింగ్ (నిర్దిష్ట పేరు) కల్పించినట్లయితే మార్కెటింగ్ సౌకర్యం పెరుగుతుందని తెలిపారు. విల్లెట్స్ గ్రామీణ ప్రాంత ప్రజలు మాత్రమే వాడతారని ఒక అపోగా ఉండేదని కాలక్రమేన చిరు ధాన్యాల ప్రాధాన్యత, పట్టణ ప్రాంత వాసులు ఆదరణ పెరిగి వారు వాడి ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. , జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులో మిల్లెట్ స్టాల్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.మిల్లెట్ స్టాల్లో రాగులు, అరికెలు, ఊదలు, నువ్వుల లడ్డు, ఇప్పపువ్వు లడ్డు, అవిసె గింజలు లడ్డూలు అనేక ప్రకృతి సహజసిద్ధమైన తినుబండారాలు, మునగాకు, కరివేపాకు, పొడులు, ప్రదర్శన చేయడం జరిగిందని ప్రజలందరూ వీటిని తినటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అని అన్నారు. విప్ప పువ్వు లడ్డు తినడం వల్ల రక్తహీనత నుడి కాపాడుకోవడంతోపాటు భవిష్యత్తులో బీపీ షుగర్ లాంటి వ్యాధులు గురి కాకుండా ఉంటామని తెలిపారు.చిరు ధాన్యాలు పోషకాలను అందించడమే కాకుండా రోగ కారకాలను శరీరంలో నుంచి తొలగించి దేహాన్ని శుద్ధి చేస్తాయని చెప్పారు కలెక్టరేట్ కార్యాలయం ఏర్పాటుచేసిన మిల్లెట్ స్టాల్ కు విశేషమైన స్పందన లభిస్తోంది. అని వివరించారు. ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చిన ప్రజలే కాకుండా వివిధ శాఖల అధికారులు సిరి ధాన్యాల స్టాల్ సందర్శించి కొనుగోలు చేయడం ద్వారా మహిళలకు ఉపాధి మార్గాలు చేకూరుతున్నాయని తెలిపారు.కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వ లక్ష్యాల మేరకు మహిళా సాధికారత ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. అన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,డిఆర్డిఓ శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, ఇతర జిల్లా అధికారులు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 24 జూన్ 2025

# దశదీన కర్మలో పాల్గొన్న నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఎర్రుపాలెం మండలం మీ నవోలు గ్రామానికి చెందిన, నంద్రు శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు, ఈరోజు వారు దశదినకర్మలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటిస్తున్న నాయకులు, ఈ యొక్క కార్యక్రమంలో నవతరం అధ్యక్షులు,కోటా లోకేష్ నవతరం ప్రధాన కార్యదర్శి,మేకల రమేష్, నవతరం ఉపాధ్యక్షులు,గద్దల శ్రీనివాసరావు కోట రమేష్,సగుర్తి శ్యాంసుందర్ బొబ్బిలిపాడు క్రిస్టోఫర్ గద్దల అనూష్ చింతిరాల శ్రీనివాసరావు, నంద్రు పుల్లారావు, ఆరికట్ల బాబురావు తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.

# మల్యాల లో శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

ప్రజా గొంతుక/మల్యాల




డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ మల్యాల మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బలిదాన దివస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు కార్యక్రమంలో మాట్లాడుతూ 370 ఆర్టికల్ దేశ అభివృద్ధికి ఆటంకం అని దాని రద్దు కోసం పోరాడిన మహనీయుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# టి. మురళీధర్ గౌడ్‌కు బీఆర్ఎస్ నేత మందడి సరోజ్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు

భూత్పూర్, జూన్ 23 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):




భూత్పూర్ మున్సిపాలిటీ సీనియర్ నాయకులు టి. మురళీధర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని, బీఆర్ఎస్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి ఆప్యాయంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సరోజ్ రెడ్డి మాట్లాడుతూ,టి. మురళీధర్ గౌడ్ పార్టీకి, ప్రజలకు అందించిన సేవలు అపూర్వం. ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా మరెన్నో సంవత్సరాలు జీవించాలన్నదే మా ఆకాంక్ష" అని అన్నారు. మురళీధర్ గౌడ్ తన పట్ల చూపిన సానుభూతి పూరిత శుభాకాంక్షలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

# స్వార్థంకోసం పార్టీ మార్పు.. మర్యాద రాఘవేందర్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీలో నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన రాఘవేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు సమత ప్రకాష్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి మహేశ్వరం గడ్డపై. పేదింటివాడి కళ నిజం కావాలని ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడికి ఇల్లు నిర్మించాలని ఒక దృఢ సంకల్పంతో ముందుకెళ్లడం జరుగుతుంది అలాగే దేశంలోనే ఎక్కడలేని విధంగా ప్రభుత్వం రేషన్ షాపులలో పేదలకు సన్న బియ్యాన్ని ఇవ్వడం జరుగుతుంది మరియు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ని సరఫరా చేయడం జరుగుతుంది ముఖ్యంగా అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్సులో ఫ్రీగా ప్రయాణం చేసే అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ కల్పించింది ఇన్ని మంచి పథకాలు చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీలో నుండి రాఘవేందర్ రెడ్డి ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి ఆధ్వర్యంలో.. తన అనుచరులతో టిఆర్ఎస్ కండువా కప్పుకోవడం సిగ్గుచేటు అంటూ ఘాటుగా విమర్శలు చేశారు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరడం పై మహిళా అధ్యక్షురాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అనేది ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉంటుంది కానీ ఇక్కడ అక్రమాలకు దౌర్జన్యాలకు ఎటువంటి స్థానం ఉండదని తెలుసుకున్న మర్యాద రాఘవేందర్ రెడ్డి ఎక్కడైతే కేరాఫ్ అడ్రస్ గా.. అక్రమాలకు అడ్డగా.. చెప్పుకుంటారో.. ఆ పార్టీలోకి వెళ్లడం సిగ్గుచేటు అని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలకు ఉన్న నమ్మకాన్ని తప్పు దోహ పట్టించడం కోసమే.. ఈ యొక్క ప్రయత్నాలు చేసినట్లుగా.. తెలియజేస్తూ తగిన బుద్ధి ప్రజలే చెప్తారని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ తెలియజేశారు



# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసినటువంటి దుండుగులను వెంటనే శిక్షించాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కి వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి కి మెమోరాండం అందజేసిన ప్రజాసంఘాల నాయకులు ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, కుల్కచర్ల మండల పరిధిలోని,పుట్టపహాడ్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని,వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కి వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి కి ప్రజాసంఘాల నాయకులు మెమొరండం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వారిని కఠినంగా,శిక్షించాలని ఇట్లాంటి సంఘ విద్రోహ శక్తులను ప్రోత్సహించే వ్యక్తులను గాని వ్యవస్థను గాని రూపుమాపాలని సమసమాజ నిర్మాణం కోసం పాటు పడిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక దిక్సూచిగా దేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని రచించి అన్ని వ్యవస్థలను సమర్థవంతంగా నిర్వహించుటకు దారి చూపించిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యూనివర్సిటీలో చదివి మేధావిగా పేరుందిన వ్యక్తి విగ్రహం ధ్వంసం చేయడం చాలా దుర్మార్గమైన చర్యగా భావిస్తూ,ఇలాంటి సంఘటనలను ఇకముందు జరగకూడదని ఇలా చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వివిధ ప్రజాసంఘాలు చెందిన వ్యక్తులు ఈ రాములు అడ్వకేట్ మొగులయ్య తిరుమలాపూర్ లక్నాపూర్ శ్రీనివాస్ స్వేరో వినోద్ కుమార్ భరత్ కుమార్ మంచంపల్లి శ్రీనివాస్ జాఫర్పల్లి వెంకటన్న బుగ్గన బుచ్చన్న నరేందర్ వై రాములు ఎర్రంపల్లి శ్రీనివాస్ వెంకట్ రాములు బోరు కృష్ణ తదితరులు పాల్గొని మెమోరండం ఇవ్వడం జరిగింది.

# ఇండ్ల మంజూరు కోసం రోడ్డెక్కిన పేదలు.

నిరసన వ్యక్తం చేస్తున్న..పిండిప్రోలు గ్రామ ప్రజలు. 39 ఇందిరమ్మ ఇండ్లు తరలించుకున్నాడని ఆందోళనలు..
కాంగ్రెస్ నాయకుల కనుసన్నల్లోనే జాబితాలు..!కమిటీ సభ్యులు వేలల్లో లంచాలు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు
ఇతర గ్రామాలకు ఇండ్లు తరలించారని ప్రత్యక్ష ఆందోళనకు దిగిన లబ్ధిదారులు.తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్.




ఇందిరమ్మ ఇండ్లు పక్కదారి పట్టయా..? అర్హులకు కాకుండా కాంగ్రెస్ నాయకులకు, వారి బంధువులకు మాత్రమే కేటాయించారా..? అర్హులైన పేదలు అడిగితే రూ. వేలల్లో లంచాలు డిమాండ్ చేశారా..? అంటే ప్రస్తుత పరిస్థితులను చూస్తే అవుననే అనిపిస్తున్నది. ఇండ్ల మంజూరులో ఇందిరమ్మ కమిటీల జోక్యం ఉండటం వలన రూ.వేలల్లో డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో గ్రామసభలో 79 మంది లబ్ధిదారులను గుర్తించగా మండలంలోని చోటామోటా కాంగ్రెస్ నాయకుడు పిండిప్రోలు గ్రామంలోని 79 ఇందిరమ్మ ఇండ్ల నుంచి తనకు అనుకూలంగా ఉన్న మరి కొన్ని గ్రామాలకు 39 ఇందిరమ్మ ఇండ్లు తరలించుకున్నాడని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. తమ గ్రామంలోని అర్హులను వదిలి ఆ కాంగ్రెస్ నాయకుడు వారి బంధువులకు ఇండ్లు కేటాయించుకున్నారని నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మండలంలో అనేక చోట్ల నిరుపేదలు ఆందోళనకు దిగుతున్నారు. నిజానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం విషయంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫేస్టోలో చెప్పినదానికి విరుద్ధంగా ఓ కాంగ్రెస్ నాయకుడు ఒంటెద్దు పోకడ పోతున్నాడని ఆరోపిస్తున్నారు. నిరుపేదలను కనికరించడం లేదని, అర్హులకు తమకు అన్యాయం జరుగుతున్నదని వాపోతున్నారు. పైసలిచ్చినోళ్లకేనా.. పేదోళ్లకు ఇవ్వరా. ఇండ్లు ఉన్నోళ్లకే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తరా..? పేదోళ్లకు ఇవ్వరా..?' అంటూ తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో ఆశావాహులు ఆందోళనకు దిగారు సోమవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఖమ్మం- వరంగల్ రోడ్డుపై బైఠాయించి మహిళలు, గ్రామస్తులు అఖిలపక్షాల ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. అనంతరం వారు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం,తాహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలు ఎంపీడీవో, తహసిల్దార్ లకు అందజేశారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను,బీఆర్ఎస్ మండల నాయకులు చామకూరి రాజు మాట్లాడుతూ.. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే పేరిట వారికి నచ్చినోళ్ల పేర్లు రాసుకుంటున్నారని మండిపడ్డారు. అటు అధికారులు, ఇటు కాంగ్రెస్ కమిటీ సభ్యులు అసలైన పేదోళ్లను గాలికి వదిలేసి భవనాలు, భూములు ఉన్న వారికి ఇండ్లు ఎలా మంజూరు చేస్తారని ప్రశ్నించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెప్పిన పేర్లు రాసుకొని కనీసం విచారణ చేపట్టకుండా అర్హుల జాబితాను ప్రకటించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కొందరు కాంగ్రెస్ నాయకులు 20వేల నుంచి 50 వేల వరకు బేరసారాలు చేసుకొని ఇందిరమ్మ కమిటీ సభ్యులు తమ మద్దతుదారులకు ఇండ్లు కేటాయించారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పద్మనాభుల సుధాకర్ రావు, చల్ల వెంకటేశ్వర్లు, రామనబోయిన రవి, కాంపాటి బాబురావు, పప్పుల ఉపేందర్, పిట్టల పాపారావు, అంగడి వీరస్వామి, టిఆర్ఎస్ నాయకులు పరికపల్లి చంద్రశేఖర్, దొండేటి నిర్మలరావు, వేగనాటి వెంకట్రావు, కొమ్ము నాగేశ్వరావు, నాగాటి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ప్రతీ గడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు: కెఎల్ఆర్

మహేశ్వరం నియోజకవర్గంలో 48 క్లస్టర్లకు 480 ఇన్చార్జులు నియామకం.
నియామక పత్రాలు అందించిన అబ్జర్వర్ ధారాసింగ్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




గ్రామీణ స్థాయిలో పని చేసే కార్యకర్తలు, నాయకులకు ఎప్పుడూ గౌరవం ఉంటుందని మహేశ్వరం నియోజకవర్గం అబ్జర్వర్ ధారాసింగ్ అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలో 48 క్లస్టర్లల్లో 480మంది ఇన్చార్జిలు, బూత్ స్థాయిలో పదిమంది కో-ఆర్డినేటర్స్ ను కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నియమించారు.ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ఇన్చార్జిలు, కో-ఆర్డినేటర్స్ వ్యవస్థలు దోహదపడతాయని అన్నారు.ప్రతీబూత్, గ్రామం, డివిజన్, వార్డుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమాన్ని ప్రతీ గడపకు తీసుకెళ్లాలని ధారాసింగ్ అన్నారు.పార్టీ కో- ఆర్డినేటర్స్, ఇన్చార్జులకు ఈ సందర్భంగా కేఎల్ఆర్ కాంగ్రెస్ కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు ఖాళీ స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లు శంకుస్థాపన కార్యక్రమం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:23



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీలోనీ 3,4,5,6,10,11,వార్డులలో నిర్వహించి వారికి ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం .రామదుర్గారెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, మాజీ వైస్ చైర్ పర్సన్ సలహాదారు పిల్లి ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ అన్ని పాక శ్రీనివాసులు , మాజీ కౌన్సిలర్ దేపావత్ ప్రసాద్ , మాజీ కౌన్సిలర్ ఎల్లమ్మ సలహాదారులు తక్కలపల్లి సైదులు కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ అధ్యక్షులు గౌని రాజారమేష్ , కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు నకిరేకంటి సైదులు ,హాలియా మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాసులు, హాలియా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి మజార్ మోహినిద్దీన్ , మరియు పుర ప్రముఖులు వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది



# వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలునిర్వహిస్తున్నరాజేశ్వరమ్మ

దేవాలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరమ్మ
ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ,దోమ మండల పరిధిలోని మోత్కూరు గ్రామంలో వర్షాలు బాగా పడి గ్రామంలోని మరియు రాష్ట్రంలోని రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామంలోని అన్ని దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న దేవాలయ కమిటీ ఛైర్మన్ రాజేశ్వరమ్మ వారితో పాటు ఈ కార్యక్రమంలో దేవాలయ పురోహితులు శ్రీకాంత్,వారాల అనంతయ్య,గుర్మిట్కల్ బిచన్న,లింగయ్య,శివ, అమర్నాథ్ రెడ్డి,సురేష్, మల్లేష్,శ్రీనివాస్,నగేష్, అశోక్,నరేష్,మల్లేష్,నర్సింలు,అరవింద్,మహేష్,గ్రామ పెద్దలు,దేవాలయ కమిటీ సభ్యులు,భజన మండలి భక్తులు,యువకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలు ఎన్నికలపై యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం

ముఖ్య అతిథిగా పాల్గొన్న యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు భీరం రాజేష్
ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల




మెట్ పల్లి పట్టణంలో సోమవారం రోజున స్థానిక సంస్థలు ఎన్నికలపై నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కోరుట్ల నియోజక వర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భీరం రాజేష్ పాల్గొన్నారు... ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భీరం రాజేష్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ ముందుండి అత్యధిక స్థానాలు కైవసం చేసుకునే దిశగా అడుగులు వేయాలని తెలిపారు... యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి కీలకమని, పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.. రానున్న ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు పోటీ చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో సంప్రదింపులు జరిపి, యువజన కాంగ్రెస్ నాయకులను సర్పంచులుగా ఎంపీటీసీలుగా కౌన్సిలర్లుగా గెలిపించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు... కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం లో యూత్ కాంగ్రెస్ కి సమోచిత స్థానం కల్పించాలని,ప్రతి ప్రోగ్రామ్ లో యువజన కాంగ్రెస్ నాయకుల ప్రోటోకాల్ పాటించే విధంగా జిల్లా అధ్యక్షులు చర్యలు తీసుకోవాలని విన్నవించారు.జగిత్యాల జిల్లాలోని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా మెట్పల్లి పట్టణంలో సమీక్ష సమావేశం నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఇదేవిధంగా యూత్ కాంగ్రెస్ నాయకులు అందరూ సమిష్టిగా ముందుకు సాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రతి గ్రామంలో జెండా ఎగరవేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అమల రాహుల్,జిల్లా ప్రధాన కార్యదర్శి కటకం చంద్రశేఖర్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కొడిమియాల దీపక్ ,నియోజవర్గ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల గంగాధర్, మండల అధ్యక్షులు ఇంద్రాల హరీష్ ,మెట్పల్లి మండల అధ్యక్షుడు పుల్లూరి వెంకటేష్ ,ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు నల్లూరి సాగర్, మల్లాపూర్ మండల ఉపాధ్యక్షుడు బల్సాని ప్రణయ్, మండలాల ప్రధాన కార్యదర్శి కార్యదర్శి ఆల్ గొట్ సాయికుమార్,సాయికుమార్, అబ్బ రాహుల్ ,కుంటాల వికాస్ మిట్టపల్లి భూమేష్ ,అఖిల్ ,సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు...

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి.

నివాళులర్పించిన భారతీయ జనతా పార్టీ నాయకులు.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 23 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిలుట్ల గ్రామంలో భారతీయ జనతా పార్టీ బూత్ నెంబర్ 168 లో సోమవారం రోజున జన సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించరు. బిజెపి శివంపేట మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం బూత్ లో మొక్కలు నాటడం జరిగింది. మండల బిజెపి అధ్యక్షుడు మాట్లాడుతూ అఖండ భారతావని కోసం ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ జన సంగ్ వ్యవస్థాపకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. అలాగే 370 ఆర్టికల్ దేశ అభివృద్ధికి ఆటంకం అని దాన్ని రద్దు కోసం పోరాడిన మహానీయుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు గులయ్యగారి రాజు,సీనియర్ నాయకులు బొందిలా శ్రీనివాస్ గౌడ్, గులయ్యగరి శ్రీనివాస్ మాజీ వాడు సభ్యులు గులాయ్య గారి సుదర్శన్,మరియు సంద్ర శ్రీశైలం,మాసాయిపేట గంగాధర్,బిజెపి కార్యకర్తలు బబ్బురి మహేష్ యాదవ్,బండారి కమల్, కిషోర్, బోసు నర్సింలు ,పెద్దపులి రాము, లక్ష్మణ్,మల్లేష్,రాజు,వేణు, అశోక్,రఘుపతి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.





# -ప్రజావాణికి 68 ఫిర్యాదులు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 23 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్క రించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 68 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి త్యాగం అనంతం - శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి మరియు తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈరోజు శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివస్ సందర్భంగా ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు మరియు రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆదేశాల మేరకు లక్ష్యం కోసం లక్ష చెట్లు కార్యక్రమంలో భాగంగా నంది హిల్స్ మరియు జిల్లెల గుడా లో నిర్వహించినటువంటి దేశీయ చెట్ల మొక్కలను నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మహిళా మోర్చా నాయకురాలు, వివిధ మోర్చాల నాయకులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు మరియు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 24 జూన్ 2025

## పెండింగ్ బిల్లుల కోసం రూ.700కోట్లు నిధులు విడుదల.ఎమ్మెల్సీ శ్రీపాల్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పీఆర్టీయు సంఘ పక్షాన పలుమార్లు ఇచ్చిన ప్రాతినిధ్యం మేరకు దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న బిల్లుల చెల్లింపునకు గాను రూ.700కోట్లు నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న బిల్లుల చెల్లింపులు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, పీఆర్టీయు సంఘ కృషి మేరకు ప్రభుత్వం నిధుల విడుదల చేసిందని చర్ల మండల శాఖ హర్షం వ్యక్తం చేసింది.ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి,పీఆర్టీయు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండు లక్ష్మణ్, పులగం దామోదర్ రెడ్డిలు ముఖ్యంగా రూ.270కోట్లు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పెండింగ్ మెడికల్ బిల్లుల చెల్లింపునకు గాను కేటాయించగా ఇప్పటికే జిల్లాల వారీగా మెడికల్ బిల్లుల చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైంది. మిగిలిన నిధులతో పెండింగ్ జీపీఎఫ్ పార్ట్ ఫైనల్స్, తుది చెల్లింపులు,వేతన బకాయిల చెల్లింపు కూడ జరగనుంది.పెండింగ్ బిల్లుల సాధనలో ప్రభుత్వాన్ని ఒప్పించి నిధుల విడుదలకై అవిరామ కృషితో శ్రమిస్తూ ఉన్న ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, పీఆర్టీయు రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు,గుండు లక్ష్మణ్, పులగం దామోదర్ రెడ్డిలకు చర్ల మండల శాఖ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎస్ఎస్ఎస్. రవి కుమార్, ప్రధాన కార్యదర్శి వీరభద్రం,రాష్ట్ర జిల్లా కార్యదర్శులు వేణు,శ్రీనివాస్ గురుమూర్తి,కేహెచ్ కేవస్ ఎన్. రాజు, వైవి.రాజు,పున్నం సారయ్య,మీడియం రామకృష్ణ, రామయ్య.తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సూర్యచంద్రకు అండగా నిలిచిన చిలుకనగర్ మాల సంఘం

ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి 23జూన్ 2025




చిలు కనగర్ డివిజన్లోని మాల సంఘం మునకు చెందిన సూర్యచంద్ర అనే వ్యక్తి గత కొన్ని చిలుక నగర్ డివిజన్లో కొన్ని సంవత్సరాలుగా నివసిస్తున్నాడు గత సంవత్సరం అనుకోకుండా తార్నాక రోడ్డు మార్గంలో ప్రమాదం సంభవించింది అప్పటినుండి ఆర్థిక ఇబ్బందులతో ఇంటికే పరిమితమయ్యాడు ఈ విషయం తెలుసుకున్న చిలుకనగర్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాస శేఖర్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు ఆయనకు ఆర్థిక సహాయం చేశారు అనంతరం ఒక రైస్ బాగ్ కూడా ఇవ్వడం జరిగినది అదేవిధంగా భవిష్యత్తులో కూడా చిలకనగర్ మాల సంఘం మాలలకు అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో చిలుకనగర్ మాల సంఘం సభ్యులందరూ పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో కోంద్రరాములు. మంచినీళ్ల శ్రీనివాస్, కొంగర రామచంద్రం దేవుళ్ళ పురుషోత్తం పోసేటి కృష్ణ ,బెజ్జం రవికుమార్ ,నక్క సుందర్ ఆంజనేయులు ,మహేందర్, రామ్ నర్సయ్య అనుముల వీరు ,రావుల శ్రీనివాస్ మన్నెంపు శ్రీనివాసరావు ,మాస దామోదర్ ,అల్లూరి బాబురావు పోచయ్య ,పూతల రామకృష్ణ , సుదర్శన్, మేకల అనిల్ కుమార్ అనిల్ ,పవన్ కుమార్ ,భాస్కర్ సుదల భాస్కర్ ,నరేష్,నరేందర్ స్వామి ,అర్జున్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయ పెండింగ్ నిధులు విడుదల పట్ల హర్షం

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పెండింగ్ బిల్లుల నిధులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, పి ఆర్ టి యు టీఎస్ సంఘం యొక్క పోరాట ఫలితమే పెండింగ్ బిల్లులు విడుదల అయ్యాయని పి ఆర్ టి యు టిఎస్ చర్ల మండల శాఖ అధ్యక్షుడు రవికుమార్ అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుండు లక్ష్మణ్, పులగం దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో అనేకసార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు ద్వారా ఇచ్చిన విజ్ఞప్తి మేరకు, దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న బిల్లుల కు ప్రభుత్వం నిధులు కేటాయించి 700 కోట్ల రూపాయలను విడుదల చేసిందని తెలిపారు. ఇందులో 270 కోట్లు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెండింగ్ మెడికల్ బిల్లుల చెల్లింపులకు కేటాయించగా, ఇప్పటికే జిల్లాల వారీగా చెల్లింపులు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. అదేవిధంగా మిగిలిన నిధులతో పెండింగ్ జిపిఎఫ్ పార్ట్ ఫైనల్స్ తుది చెల్లింపుల ప్రక్రియ వేతన బకాయి చెల్లింపులు కూడా జరుగుతుందని తెలుపుతూ, ఈ సందర్భంగా బిల్లుల సాధనలో ప్రభుత్వాన్ని ఒప్పించి నిధుల విడుదలపై అవిరామ కృషిచేసిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుండు లక్ష్మణ్, పులగం దామోదర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల ప్రధాన కార్యదర్శి వీరభద్రం, రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు వేణు, శ్రీనివాస్, గురుమూర్తి, రాజు, వైవి రాజు, పున్నం సారయ్య, మిడియం రామకృష్ణ, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా సంబరాలు నిర్వహించాలి. భట్టివిక్రమార్క

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



గాంధీభవన్,జై బాపు ..జై భీం..జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి కామెంట్స్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో రైతు భరోసా సంబరాలు చేయాలి.9రోజుల్లో 9వేలకోట్ల పైచిలుకు రైతు భరోసా కింద్ర రైతుల ఖాతాల్లో జమ చేశాం.మొత్తం ఒక కోటి నలభై తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల నూట పదకొండు ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశాం.రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేశాం.తెలంగాణలో పేదలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు జరుగుతుంది. ఈనెల 16 న రైతు భరోసా నిధులు విడుదల ప్రారంభించాం 24 న పూర్తి చేస్తున్నాం.ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి, మంత్రులు అందరూ సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ వద్ద నుండి రైతు వేదికల్లో ఉన్న రైతులకు సందేశం ఇస్తారు.కనుక ఈనెల 24 న మండల పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్రంలో అన్ని మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున రైతు భరోసా సంబరాలు నిర్వహించాలి.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్ట్‌చెయ్యాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య డిమాండ్

ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)




పరిగి : కుల్కచర్ల మండల పరిధిలోని ,పుట్టపహాడ్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కుడిచేతి వేళ్ళు ధ్వంసం చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ, ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని నేడు వ్యవసాయ కార్మిక సంఘం,సిఐటియు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో పరిగి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య, కొత్తూరు చంద్రయ్య మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం విగ్రహం కుడి చేతి వేలు గుర్తుతెలగని దుండవులు ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై పోలీసులు పూర్తి స్థాయి దర్యాప్తు చేసి వెంటనే దుండగులను అరెస్టు చేసి కఠినంగా చేసించాలని వారు డిమాండ్ చేశారు. లేని ఎడల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రఘురాం,బండి వెంకటయ్య రాంచంద్రి,ప్రశాంత్,రాము, ప్రభు, బాలరాజ్,బాలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కౌశిక్..నీ స్వగ్రామంలో చేసిన అభివృద్ధి ఏంటి?

= విదేశాల్లో పర్యటించేందుకే ప్రాధాన్యత నా? ప్రజా గొంతుక న్యూస్ / వీణవంక ప్రతినిధి/ రాజు యాదవ్



= రూ. 1000 కోట్ల సంగతి ఏంటి? = ఎమ్మెల్సీగానైనా నువ్వు చేసిన అభివృద్ధి ఏది?= కాంగ్రెస్ యువనేత ప్రశాంత్ పటేల్ ఫైర్ హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన స్వగ్రామమైన వీణవంక మండలంలో చేసిన అభివృద్ధి ఎక్కడ? అని కాంగ్రెస్ యువ నాయకుడు ప్రశాంత్ పటేల్ మద్దుల ప్రశ్నించారు. కనీసం గా సొంతూరుని కౌశిక్ అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా సుమారు రెండేళ్లు ఉన్న, ఎమ్మెల్యేగా ఏడాది దాటుతున్నా నియోజకవర్గ అభివృద్ధిపై కనీస పట్టింపు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ చార్జి ప్రణవ్ ను విమర్శించడానికి బీఆర్ఎస్ నాయకులకు నైతిక అర్హత లేదని స్పష్టం చేశారు. కౌశిక్ రెడ్డి రూ.1000 కోట్లు అని చెప్పి.. కనీసంగా నియోజకవర్గంలో పట్టించుకోకుండా.. విదేశీ పర్యటనలు చేస్తూ.. కాలాన్ని వెల్లదీస్తున్నారని విమర్శించారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండే జననేత ప్రణవ్ బాబు అని వెల్లడించారు. ఎమ్మెల్సీగా ఉండే సైతం హుజురాబాద్ నియోజకవర్గానికి పైసా పనిచేయని నాయకుడు కౌశిక్ రెడ్డి అని విమర్శించారు. తన సొంత మండలం అయిన వీణవంకలో డబుల్” బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు అందించాలనే సోయి లేని నేత ఎమ్మెల్యే అని ప్రశాంత్ విమర్శించారు. “డబుల్” ఇండ్లు శిథిలావస్థకు చేరుకుంటున్న .. స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి కనీస పట్టింపు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ చార్జి ప్రణవ్.. ప్రజా క్షేత్రంలో చేస్తున్న పనుల గురించి జనం అందరికీ తెలుసని వెల్లడించారు. ప్రణవ్ బాబు తాత ల కాలం నుంచి ప్రజాక్షేత్రంలో నే ఉండి ప్రజా సేవ చేస్తున్నారని స్పష్టం చేశారు. ప్రస్తుత హుజురాబాద్ ఎమ్మెల్యేకు రాజీనామా చేసి మరోసారి గెలిచే దమ్ముందా? అని సవాల్ విసిరారు. ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం చేసిన పనులు ఏమిటో కౌశిక్ రెడ్డి చెప్పాలని అడిగారు. స్థానిక ఎమ్మెల్యే పనితీరుపై ప్రజాక్షేత్రంలో చర్చకు కాంగ్రెస్ నాయకులు అయిన తాము సిద్ధమని స్పష్టం చేశారు. ప్రణవ్ కనీసం గా వార్డు మెంబర్ గా గెలవలేదని గులాబీ పార్టీ నాయకులు విమర్శిస్తున్నారని, కానీ, ఆయన తాతల కాలం నుంచి రాజకీయం ఆ కుటుంబం నుంచి కొనసాగుతున్నదని, ఆ సంగతి గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. మరోసారి తమ జననేత ప్రణవ్ జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## ఉపాధ్యాయులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించటం అనుచితం

పిఆర్టియు జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నారాయణ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-

రాష్ట్రంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, మరియు ఉన్నత పాఠశాలల పర్యవేక్షణ కోసం ఎస్జీటీలు, ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్లను పర్యవేక్షణ అధికారులుగా నియమించడం అన్యాయమని పిఆర్టియు తెలంగాణ జిల్లా అధ్యక్షులు శ్రీ లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు. ఇది విద్యారంగానికి తిరోగమన చర్యగా అభివర్ణించారు.పాఠశాలల తనిఖీల నిమిత్తం అనుభవజ్ఞులైన సుమారు 150 మందికి పైగా ఉపాధ్యాయులను బాధ్యతలకే పరిమితం చేయడం వల్ల వారు పని చేస్తున్న పాఠశాలల్లో బోధనకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, విద్యా ప్రమాణాలు మరింత దిగజారే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని, బదులుగా మామూలు విధంగా మండల విద్యాధికారులు, ఉప విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖాధికారులను నియమించి పాఠశాలల పర్యవేక్షణను కొనసాగించాలని డిమాండ్ చేశారు.గౌరవాధ్యక్షులు అమర సింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సాయి రెడ్డి కూడా ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికే పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలు విద్యా ప్రమాణాలను ప్రభావితం చేస్తున్న తరుణంలో, మరింతగా ఉపాధ్యాయులను బోధన తప్పించి ఇతర బాధ్యతలకు నియమించడం అనాలోచిత చర్యగా అభివర్ణించారు.అలాగే, కామన్ సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి, ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, బదిలీల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ఎంపీ వద్దిరాజు పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశంలో

ప్రజాగొంతుక /హైదరాబాద్ /జూన్/ 23

పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం కర్ణాటకలోని కూర్గ్ (కొడుగు)లో మూడవ రోజు సమావేశమయ్యింది.స్థాయీ సంఘం అధ్యయన యాత్ర కర్ణాటకలో నాలుగు రోజులుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే.సంఘం ఛైర్మన్ సునీల్ తర్కరే అధ్యక్షతన సభ్యులు వివిధ చమురు సంస్థల ఉన్నతాధికారులు, అధికారులు,ప్రతినిధులతో సమావేశమై వినియోగదారులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన మరింత మెరుగైన, సత్వర సేవలందించే అంశాలపై చర్చించారు.ఇందులో భాగంగా సోమవారం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్,భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్,నుమలిగర్హ్ రిఫైనరీ లిమిటెడ్,బల్మేర్ లవారీ కంపెనీ లిమిటెడ్ అధికారులు, ప్రతినిధులతో సమావేశమయ్యారు.చమురు సంస్థల పురోభివృద్ధికి చేపట్టవలసిన, వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు,వాటి పరిష్కారానికి తీసుకోవలసిన చర్యల గురించి సమావేశంలో చర్చ జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు అధికారులకు పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు

## చర్ల మేజర్ గ్రామ పంచాయతీ లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి.దొడ్డి తాతారావు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు- మాజీ శాసన సభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు చర్ల గ్రామ పంచాయితీలో నెలకొన్న సమస్యలు వీది దీపాలు ఎక్కడ కూడా ఎలిగె పరిస్థితి లేదు డ్రైనేజీ క్లీనింగ్ చేసే పరిస్థితి లేదు వీదుల్లో బ్లీచింగ్ చల్లె పరిస్థితి లేదు ఎక్కడ చూసినా మురికి కాలువలు గ్రామ పంచాయతీ విష జ్వరాలు బారిన పడి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉన్నందున గ్రామ పంచాయతీ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామ పంచాయతీ గుమాస్తా కి బిఆర్ఎస్ పార్టీ కమిటీ అధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ యూత్ నాయకులు కాకి అనిల్.మహిళా ఉపాధ్యక్షురాలు కుప్పాల సౌజన్య. బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు.పార్టీ సీనియర్ నాయకులు పంజా రాజు.తడికల బుల్లేబ్బాయి కట్టం కన్నారావు గాధంశెట్టి కిషోర్.కుక్కడప్పు సాయి.సృజన కోటి శ్రీకాంత్.పాగా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉమామహేశ్వర స్వామి ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూన్ 23 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం మైలారం గ్రామంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి, భూలక్ష్మి, పోచమ్మ తల్లి, పెద్దమ్మ తల్లి ప్రతిష్టాపన ఎనిమిదవ సంవత్సరాలు పురస్కరించుకొని వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది ఈ గ్రామ ప్రజలు అందరూ కలిసి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ శివపార్వతుల కళ్యాణాన్ని వీక్షించి సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించుకున్నారు.

## సింగరేణి సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వంగల శ్రీనివాసరావుకు ఘన నివాళి

ప్రజా గొంతుక న్యూస్, జూన్ 23/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్‌లో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న వంగల శ్రీనివాసరావు (50) సోమవారం హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అకాల మరణం చెందారు. ఆయన మృతికి సంతాపంగా కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్ పర్యవేక్షణలో సంతాప సభ నిర్వహించారు. సెక్యూరిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీనివాసరావు చిత్రపటానికి అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్ మాట్లాడుతూ, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ అకాల మరణం తమకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సెక్యూరిటీ అధికారులు, సిబ్బంది తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.శ్రీనివాసరావు రెండుసార్లు కొత్తగూడెం ఏరియాలో సెక్యూరిటీ అధికారిగా పనిచేశారు. స్వస్థలం ఇల్లందు కాగా, ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు, వారిలో ఒక కుమార్తెకు వివాహం జరిగింది. విధుల పట్ల అంకితభావంతో పనిచేసే శ్రీనివాస్‌ను కోల్పోవడం చాలా బాధాకరమని సభకు హాజరైన వారంతా అన్నారు.ఈ సంతాప సభలో ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రటరీ మోహన్ రెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, షిఫ్ట్ జమీందార్ కె. కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ హనోక్ రాజ్, యాక్టింగ్ క్లర్క్ సురేష్, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ జె. రాంబాబు, మల్లికార్జున్, మైసరాజేష్, కోడి నవీన్, జితుకు రాంబాబు, క్రాంతి, కప్పల శ్రీనివాస్, పిట్టల చంద్రమోహన్, సుద్దాల శంకర్, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది నూకరాజు, ఈశ్వర్, కిరణ్, జూల రాజేష్, ఇతర సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## రైతుల పక్షాన పోరుబాటకి దిగుతాం.. మంచే.పాండు యాదవ్

బిఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా ఉంటుంది పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండుయాదవ్

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలలో పి.ఏ.సి.ఎస్ చైర్మన్, హైదరాబాద్ %ఒ% రంగారెడ్డి , డి.సి.యం.ఎస్ డైరెక్టర్ మంచె.పాండు యాదవ్, పి.ఏ.సి.ఎస్ వైస్ ఛైర్మన్ డి.వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహేశ్వరం మండల రైతుల పక్షాణాణ తెలంగాణా ప్రభుత్వానికి వెచ్చరించడ ఏమనగా ఈ రోజు జరిగే కేబినేట్ సమావేశంలో, జిల్లాలోని మిగిలిన 9 రైతుల రైతు బంధు బరోసా నిధులు మంజూరు చేస్తు నిధుల విడుదలకు ఆదేశాలు ఇవ్వని యెడల, మండల రైతుల పక్షాణ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుము ఇప్పటికైన మేలుకొని మహేశ్వరం మండలంలోని రైతులందరికి రైతు బరోసా నిధులు జారీ చేయలని అభ్యర్తస్తూ ఉన్నాము, ఈ రోజు నిర్ణయం తీసుకొకి యెడల బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాణ పారు బాటకి దిగుతామని మరో సారి హెచ్చరిస్తూ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులను గ్రామలలో తిరగనివ్వబోమని బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన హెచ్చరిస్తున్నాము



## భాజపా ఆధ్వర్యంలో 'శక్తి కేంద్ర రచ్చబండ'

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'శక్తి కేంద్ర రచ్చబండ' కార్యక్రమాన్ని ఆ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కంద్రపు త్రినాధ్ రెడ్డి అధ్యక్షతన సోమవారం సీతానగరం శక్తి కేంద్రం పరిధిలోని పర్ణశాలలో ఘనంగా నిర్వహించారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 11 ఏళ్ల సుపరిపాలనకు గుర్తుగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో భారతదేశానికి అంతర్జాతీయ గుర్తింపుతో పాటుగా భారతదేశం పలు రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. అదేవిధంగా గిరిజనాభివృద్ధి, సాంస్కృతిక వారసత్వం పరిరక్షణ, బలమైన అంతర్జాతీయ గుర్తింపు దేశానికి లభించాయని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు పంపిణీ చేయడానికి కరపత్రాలు విడుదల చేశారు. భవిష్యత్తులో బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మ, జిల్లా ఉపాధ్యక్షుడు పసుమర్తి సతీష్, మండల ప్రధాన కార్యదర్శి కుందవరపు పవన్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు కాగితాల త్రినాధ్ రెడ్డి, కమిటీ సభ్యుడు కాగితాల శ్యాము తదితరులు పాల్గొన్నారు.




## ఖబడ్ధార్ మతోన్మాదుల్లారా..

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చెయ్యాలి.

దళిత సంఘాల ముఖ్య నాయకుల డిమాండ్కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం,పుట్టపహాడ్ గ్రామంలో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కుడిచేతి వేళ్ళు ధ్వంసం చేయడాన్ని ఖండిస్తూ కుల్కచర్ల దళిత మండల సంఘం అధ్యక్షులు భరత్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న దళిత సంఘాల ముఖ్య నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ పోలీస్ శాఖను కోరినారు.కుల్కచర్ల పట్టణంలోని ప్రధాన చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం విగ్రహం కుడి చేతి వేలు గుర్తుతెలగని దుండవులు ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై పోలీసులు పూర్తి స్థాయి దర్యాప్తు చేసి వెంటనే దుండగులను అరెస్టు చేసి కఠినంగా చేసించాలని వారు డిమాండ్ చేశారు. లేని ఎడల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల వ్యాప్తంగా ఉన్న దళిత సంఘాల ముఖ్య నాయకులు, రాజకీయ ముఖ్య నాయకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## కరెంట్ షాక్ తగలడంతో ఆవు మృతి

మహమ్మదాబాద్ జూన్ 23 ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం : మేత మేపుకొని ఇంటికి తీసుకెళు తున్న సమయంలోకరెంట్ షాక్ తగిలి పాడి ఆవు మృతి చెందిన ఘటన మహమ్మదాబాద్ మండలం చౌదర్ పల్లి గ్రామంలో సోమవారం నాడు సాయంత్రం చోటుచేసుకుంది గ్రామస్తులు, బాధిత రైతు తెలిపిన సమాచారం ప్రకారం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన కావలి భీమయ్య పాడి ఆవును మేత మేపి సాయంత్రంఇంటికి కొట్టుకొనివెళ్తున్న సమయంలో గ్రామ సమీపంలోని ట్రాన్స్ఫార్మర్ బుడ్డిల దగ్గర ఉన్న కంచకు ఆవు తాకగానే షాక్ తో కిందపడి అక్కడి కక్కడే మృతి చెందింది. 80 వేలు ధర పెట్టి కొన్నానని ప్రతిరోజు ఆవు ఇచ్చే పాలతో తన కుటుంబా పోషణ చూసుకునేవాడినని రైతు బోరున విలపించాడు బాధిత రైతునుప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 24 జూన్ 2025

# శ్యాంప్రసాద్ ముఖర్జీ దేశానికి అందించిన సేవలు మరువలేనివి

బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి  బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి
ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 23)సూర్యాపేట:



భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ భారత దేశానికి అందించిన సేవలు మరువలేనివని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి సోమవారం పూలమాలలు వేసి ఘనంగా ఆమె నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బూర శకుంతల ఆధ్వర్యంలో, స్థానిక శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించినటువంటి మొక్కల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి హాజరై డా. శ్యామాజీ త్యాగాలను స్మరించుకుంటూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు పంపిణీ చేశారు.చల్ల శ్రీలతరెడ్డి మాట్లాడుతూ "డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే వ్యక్తిత్వమని స్వాతంత్ర్యానంతర భారత రాజకీయం లో విలక్షణ మార్గాన్ని ఎంచుకుని దేశ సమగ్రత, ఏకత్వం కోసం నిరంతరంగా కృషి చేశారనీ, ప్రఖ్యాత విద్యావేత్తగా, 33ఏళ్ల వయసులోనే కలకత్తా విశ్వవిద్యాలయానికి వైస్ చాన్సలర్‌గా నియమితులై, విద్యా రంగంలో నూతనోత్సాహాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. కేంద్ర మంత్రిగా పనిచేసినపుడు పారిశ్రామికాభివృద్ధికి కృషి చేశారని, జమ్మూ కాశ్మీర్ విషయంలో నెహ్రూ ప్రభుత్వ విధానాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ రాష్ట్రానికి ప్రత్యేక హోదా (ఆర్టికల్ 370) కల్పించడమూ, ఆ రాష్ట్ర ప్రస్తుత పరిస్థితులను దేశంలో విలీనపరచకుండా ఉంచడమూ ఆయనకు అందలేని విషయాలు అయ్యాయని, ఆయన అభిప్రాయం ప్రకారం %-% "దేశం ఒక్కటే అయితే, రాజ్యాంగం ఒక్కటే ఉండాలని, రెండు జెండాలు, రెండు ప్రధానులు అనే వ్యవస్థ దేశాన్ని చీల్చే ప్రయత్నమే అవుతుంది." అని హితవు పలికారు...ఈ నినాదంతో 1953లో ఆయన్ను కాశ్మీర్‌లో ప్రవేశించిన వెంటనే అరెస్ట్ చేయడం జరిగింది. ఆయన ఆరోగ్య పరిస్థితిని పట్టించుకోకుండా జైలులో నిర్లక్ష్యంగా ఉంచారని జూన్ 23న ఆయన మరణించడంతో, అది అనుమానాస్పద మృతిగా చరిత్రలో నమోదైందన్నారు. నెహ్రూ ప్రభుత్వం ఆయన మరణంపై పూర్తిస్థాయిలో విచారణ చేయకపోవడమూ, ఈ సంఘటనకు ఇప్పటికీ న్యాయం జరగకపోవడమూ ఆవేదన కలిగించే అంశాలుగా ఉన్నాయన్నారు. త్యాగం భారతదేశ సమగ్రతకు బలమైన నాంది. ఆయన బలిదానమే భవిష్యత్‌లో ఆర్టికల్ 370 రద్దు వంటి చారిత్రక నిర్ణయాలకు బీజమైంది. దేశం పట్ల ఆయనకున్న రాజీపడనటువంటితత్త్వ%శీ% నేటి యువతకు మార్గదర్శకంగా నిలవాలన్నారు.ఇలాంటి మహానుభావుని బలిదానాన్ని స్మరించుకుంటూ, ఈ బలిదాన్ దివస్‌ను నిర్వహించడం, పర్యావరణ పరిరక్షణకు సూచకంగా మొక్కలు పంపిణీ చేయడం ఎంతో ప్రాముఖ్యత కలిగినదిగా భావిస్తున్నామన్నారు.పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై డా. శ్యామాజీ  త్యాగాలను పునఃస్మరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బూర మల్సూర్ గౌడ్, జల్లా జనార్ధన్, బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రాంచంద్రయ్య, జుట్టుకొండ సత్యనారాయణ, చల్లమల నరసింహ, రుక్మారావు, మన్మథరెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, మహేష్, లింగారెడ్డి, కాషయ్య, ఫణినాయుడు, రవి, తాళ్ల నరేందర్ రెడ్డి, శోభారెడ్డి, మౌనిక,  దాసరివెంకన్న, బైరు విజయ్ కృష్ణ, వర్మ, గణేష్, తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్: 23

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం  హాలియా మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ముజ్జా రవి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో సురేష్, నాగయ్య, శేఖర్, ఖాదర్, రాములు, ఎండి బాబా, రషీద్, తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ కగార్‌తక్షణమేఆపివేయాలి

తిగుళ్ల బాలరాజ్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఆపరేషన్ కగార్ తక్షణమే ఆపివేయాలని చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామం కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి తీగుళ్ల బాలరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలైట్లపై అమాయకులైన యువకులను ఎన్కౌంటర్లు చేయడం మరియు డెడ్ బాడీ లుకూడా ఇవ్వకుండా కర్కశాత్వం వహించడం చాల బాదాకరమని,శాంతి చర్చలకు పిలిచి చర్చలు జరపాలి గాని ఎన్కౌంటర్ల పేర్లతో ఆదివాసి ఉద్యమ బిడ్డలను తెలంగాణ ప్రాంత బిడ్డలను ఆంధ్ర ప్రాంత బిడ్డలను చంపడం ఏ రాజ్యాంగంలో లేదని కేంద్ర ప్రభుత్వం  ఆపరేషన్ కాగర్ తక్షణమే విరమించుకోవాలని శాంతి చర్చలు జరపాలని అన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగంచేసుకోవాలి

ప్రజా గొంతుక జోన్ 23 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి:మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మినిస్టరీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ మోట స్పెషల్ ఆఫీసర్ సుభాష్ అన్నారు.సోమవారం నాడు ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామంలో ఏర్పాటుచేసిన ధర్తీ ఆభజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన సదస్సులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలు మరియు గిరిజన రైతులు విద్యార్థినీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అలాగే మారుమూల ప్రాంతాలలో నివసించే గిరిజనులు కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాలు పొందడానికి తప్పనిసరిగా వ్యక్తిగత గుర్తింపు కార్డులు అవసరమని,అందుకు ధర్తీ ఆభాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన కార్యక్రమంలో వివిధ రకాల గుర్తింపు కార్డులు అందించడానికి అన్ని శాఖల అధికారులు మీ గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తున్నందున గిరిజన కుటుంబంలోని ప్రతి ఒక్క సభ్యుడు తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకొని గుర్తింపు కార్డులు పొందాలని అన్నారు. కొండరేడ్ల గిరిజన గ్రామాలలో పి యం జన్మన్ పథకము ద్వారా వివిధ రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని,ముఖ్యంగా గిరిజన రైతుల కొరకు కరెంట్,బోరు,మోటార్లు మరియు నిరుద్యోగ కొండరెడ్ల యువతీ యువకులకు సబ్సిడీతో ఉపాధి పొందడానికి వివిధ పథకాలు అందిస్తున్నామని అలాగే కొండరెడ్ల గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని,అందరూ తప్పనిసరిగా మీకు ఇష్టమైన పథకాలను తీసుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు.గిరిజన విద్యార్థినీ విద్యార్థుల కొరకు ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలలు నెలకొల్పడం జరిగిందని తప్పనిసరిగా గిరిజనులు విద్యార్థులు అందరినీ ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలల్లో చేర్పించి వారి విద్యాభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు.అనంతరం ఈఎంఆర్ స్ పాఠశాలను సందర్శించి  ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను విద్యార్థులకు వారికి అర్థమయ్యే రీతిలో బోధిస్తున్నది లేనిది తెలుసుకొని పిల్లలను పాఠశాలల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు.అంతకుముందు గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం సందర్శించి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏవో సున్నం రాంబాబు,ఎస్ ఓ భాస్కరన్,ములకలపల్లి ఎంపీడీవో రేవతి మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వెంకటరమణ రైస్ మిల్లో చోరీ.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 23:

మెదక్ జిల్లా శివంపేట మండలం గూడూరు గ్రామంలోని శ్రీ వెంకట రమణ రైస్ మిల్ లో  గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడి 90,000 నగదు తీసుకెళ్లడం జరిగింది. రైస్ మిల్ లో పనిచేసే నరేందర్ గౌడ్, ఆదివారం రోజు రాత్రి 12 గంటల సమయంలో తాళం వేసి పై పోషన్లో పడుకోవడం జరిగింది. తెల్లారి నిద్రలేచి చూసేసరికి ఆఫీస్ రూమ్ తాళాలు పలగగొట్టి, డ్రాలోని కాయితాలను చిందరవందరగా ఉండడం గమనించి, రైస్ మిల్ యాజమాన్యం అయినటువంటి  వరద రంగయ్య, మరియు పులిమామిడి శ్రీనివాస్, శెట్టిపల్లి బిక్షపతి, బెజగం శ్రీనివాసులు రైస్ మిల్ యజమానులు, ఈ విషయం నరేందర్ గౌడ్ ద్వారా తెలుసుకున్న యజమాన్యం శివంపేట పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా పోలీస్ శాఖ వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# గ్రామ గ్రామాన ఆవిర్భావ దినోత్సవం నిర్వహించాలి

గొల్లూరు గ్రామంలో మాదిగల చైతన్య సమావేశం ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల%శీ%గోల్లూరు గ్రామం మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ  ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా జులై 7 ఎంఆర్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండగ వాతావరణంలా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించడం కోసం గోల్లూరు గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు  ఎమ్మార్పీఎస్  మహేశ్వరం మండల ఇంచార్జ్ బక్కని రవి మాదిగ  సభ అధ్యక్షత  వహించగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ   ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది.ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్రను, కమిటీ అవశ్యకతను, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, మాదిగల కర్తవ్యాన్ని వివరిస్తూ జులై 7న గ్రామంలో ఎమ్మార్పీఎస్  జెండా గద్దె నిర్మాణం చేసుకొని ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని, అన్ని కులాల ప్రజల్ని ఆహ్వానించి పండగ వాతావరణంలా ఘనంగా జరపాలని తెలుపుతూ జాతి ప్రజల్ని చైతన్యం చేయడం జరిగింది.  ఎమ్మార్పీఎస్ 30 ఏళ్లుగా సాధించినటువంటి లక్ష్యాలు అనగా వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్స్ వికలాంగుల పెన్షన్స్ ఉద్యోగాలలో రిజర్వేషన్లు రేషన్ బియ్యం కోట పెంపు ఆరోగ్యశ్రీ సాధించిన ఘనత సమాజంలో వెనుకబాటుతనానికి గురైన ప్రతి కులం వెనుక నిలిచినటువంటి ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ ని కొనియాడారు మాదిగలనే చెప్పుకోవడానికే ఆలోచించినా జాతిని దేశ అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ వరించడం జాతి లక్ష్యాన్ని మాదిగల మీద ప్రభుత్వాలకు ఉన్న ప్రేమను తెలియజేసిందని , మందకృష్ణ మాదిగ గారితో పాటు యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవం అని కొనియాడారు..... భవిష్యత్తులో  జాతి నాయకుడు తీసుకున్న నిర్ణయాలను తూచా తప్పకుండా పాటించాలని తన ఆలోచనలకు అనుగుణంగా మాదిగ సమాజం జాతి విలువను తెలుసుకుని ఎమ్మార్పీఎస్ లో భాగస్తులు అవ్వాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది  నూతనంగా ఎన్నుకోబడే గ్రామ కమిటీలు పూర్తిస్థాయిలో మాదిగల సమాజం కోసం ఎమ్మార్పీఎస్ ఏ విధంగా కృషి చేసిందో అదేవిధంగా ముందు కు సాగాలని   మన నాయకుడి ఆలోచనని అనుసరిస్తూ జాతిని ముందు ఉంచేలాగా కృషి చేయాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది  ఎమ్మార్పీఎస్ గోల్లూరు గ్రామ కమిటీ అధ్యక్షులు :: పెండ్యాల మల్లేష్ మాదిగ ఉపాధ్యక్షులు :: దామెర్లపల్లి ప్రభాకర్ మాదిగ  ప్రధాన కార్యదర్శి :: నందిపెల్లి నరసింహ మాదిగ కార్యదర్శి :: మంద రాజు మాదిగ కోశాధికారి ::మందల లక్ష్మయ్య మాదిగ సలహాదారులు :: అబ్బేసి ఆనందం మాదిగ మహేష్ మాదిగ పి బాలరాజు మాదిగ వినయ్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ విద్యార్థి గ్రామ కమిటీ అధ్యక్షులు:: మంద విష్ణు మాదిగ   ఉపాధ్యక్షులు :: మంద కార్తిక్ మాదిగ ప్రధాన కార్యదర్శి :: పెండ్యాల సంపత్ మాదిగ యువసేన అధ్యక్షులు :: నాగారం వంశీ మాదిగఉపాధ్యక్షులు::పెండ్యాల గౌతం మాదిగ ప్రధాన కార్యదర్శి :: మంద మధు మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షులు :: మంద వినయ్ మాదిగ  ఉపాధ్యక్షులు :: నందిపెల్లి బాలరాజు మాదిగ ప్రధాన కార్యదర్శి :: మంద మల్లేష్ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్( ఎం ఈ ఎఫ్ ) అధ్యక్షులు :: మంద ఆనంద్ మాదిగ ఉపాధ్యక్షులు :: మంద పాండు మాదిగ ప్రధాన కార్యదర్శి :: మంద కుమార్ మాదిగ ఈ కార్యక్రమంలో  ఎమ్మెస్ ఎఫ్  రాష్ట్ర కార్యదర్శి మరియు రంగారెడ్డి జిల్లా కో- ఇన్చార్జి చెడిపల్లి రఘువరన్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు రావు గల్ల బాబు మాదిగ  మాదిగ యువకులు కుల పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు..రాగల్ల ఉపేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి చెడిపెల్లి రఘువరన్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్  రాష్ట్ర కార్యదర్శిరంగారెడ్డి జిల్లా సి ఓ - ఇంచార్జ్

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై ప్రభుత్వం పునరాలోచించాలి.

మార్కెట్ వ్యాల్యూ పెంచితే రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ 3% చేయాలి. హైడ్రాతో రియల్ ఎస్టేట్ వ్యాపారం సర్వనాశనం.
ప్రభుత్వం రిజిస్ట్రేషన్ కార్యాలయాలను నిర్మించాలి. సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్.
ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 23)సూర్యాపేట:



రాష్ట్ర ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై పునరాలోచించాలని ఒకవేళ మార్కెట్ వ్యాల్యూ పెంచితే రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ 3% చేయాలని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ గార్డెన్ దగ్గర జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజిస్ట్రేషన్ చార్జీలను గత ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. తిరిగి నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచితే సామాన్య ప్రజలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు కానుందని వివరించారు. మార్కెట్ విలువలు పెరగడం వల్ల సామాన్య ప్రజలకు బిల్డింగ్ పర్మిషన్ తో పాటు ఎల్ ఆర్ ఎస్ కు విపరీతంగా డబ్బులు ఖర్చు అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. మార్కెట్ రేట్లు పెంచడంతో సామాన్య ప్రజలు కనీసం ఇంటిని నిర్మించుకునే పరిస్థితిలో ఉండలేరని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న చార్జీలని అమలు చేయాలని పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఎల్ అర్ ఎస్ కోసం ఆన్లైన్లో రూ.10,000 రూపాయలు చెల్లించిన వారికి మున్సిపాలిటీ అధికారులు ఆప్షన్ తీసుకోవట్లేదని తెలిపారు. ఎల్ఆర్ఎస్ పెండింగ్ లేకుండా రెగ్యులర్ చేసేటట్టు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కొరకు వెయ్యి రూపాయలు కట్టినవే అమలు చేస్తున్నారు తప్ప పదివేల రూపాయలు చెల్లించిన వారికి రిజిస్ట్రేషన్లు చేయడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా . 142 సబ్ రిజిస్టర్ ఆఫీసులు ఉన్న వాటిలో పదుల సంఖ్యలో మాత్రమే సొంత భవనాలు ఉన్నాయని అద్దె భవనాలకు బదులుగా ప్రభుత్వం నూతన సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేటలో కృష్ణ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితమే సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఎనిమిది గుంటల స్థలం భూమి యజమానులు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు రిజిస్ట్రేషన్ చేశారని చెప్పారు. నిధులు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హైడ్రా వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం సర్వనాశనమైందన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ఆధారపడ్డ ఎన్నో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి అంజయ్య గౌడ్, పట్టణ గౌరవ సలహాదారుడు, మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు ఐతగాని మల్లయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి గిరీశం, పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్, సత్యనారాయణ రెడ్డి, నాగయ్య, పట్టణ కార్యదర్శి రాపర్తి జానయ్య, పట్టేటీ కిరణ్, సారగండ్ల కోటేషూ జిల్లా ఉపాధ్యక్షుడు కోడి లింగయ్య,కిషోర్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి సొంతఇంటికలనెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం ఆంజనేయులు

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



ప్రతి పేదవాడి సొంత ఇంటిని నిర్మించుకోవాలనే కళ తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నల్ల ఆంజనేయులు అన్నారు. సోమవారం గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా మంజూరు అవుతాయని, రానివారు కంగారు పడవద్దని అర్హులైన ప్రతి పేదవాడికి ఇండ్లు అందించడమే నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి లక్ష్యం అన్నారు. విడతలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని అన్నారు. ఈ పథకం ద్వారా వేలాదిమంది ఆశ్రయహేనులు సొంత ఇంటి కలను సాకారం చేసుకుంటున్నారు. ప్రతి లబ్ధిదారుడు తన ఇంటిని సురక్షితంగా భవిష్యత్తును బలపరిచే విధంగా నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, గట్టుపల్లి మణిపాల్ రెడ్డి, వెంకటాపురం అచ్చాలు, పంచాయతీ సెక్రెటరీ యాదయ్య, బైరెడ్డి విజయ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు: ఉప్పల వెంకటయ్య, పసునూరి కృష్ణయ్య, మల్లారెడ్డి, లింగయ్య, నల్ల నాగరాజు, గిరి శ్రీనివాస్ గౌడ్, దామోద, రాజు, రాము, రమేష్, యాదయ్య, సత్యనారాయణ, నరేష్, సైదులు, జన్నయ్య, సహదేవ, వెంకటేష్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల లో బీఆర్ఎస్ నాయకుల పైన పెట్టిన అక్రమకేసులు ఎత్తివేయాలి

– మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి




పెద్దపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ మాట్లాడుతూ ఈనెల 16న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు కి ఏసీబీ మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ముఖ్యమంత్రి ఓదెలలో బిఆర్ఎస్ శ్రేణులు సీఎం దిష్టిబొమ్మ దాహనం చేయడం జరిగింది. పోత్కపల్లి పోలీసులు కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు సహా 14 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని అక్రమంగా నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీలను అమలుచేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నారనిఅన్నారు.బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే వారిపై అధికారం ఉందని పోలీసు వారిచే కేసులు చేస్తే, ఊరుకునేది లేదని బిఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్,మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పోలోజు రమేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ నరేష్,వివిధ గ్రామాల బిఆర్ఎస్ యువత అధ్యక్షులు మెరుగు మణికంఠ,పిట్టల అరుణ్ కుమార్,గడ్డం అజయ్,గడ్డం శ్యామ్,గట్టు వినయ్,కొండ్ర రవి తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ మండల అధ్యక్షుడిగా జంగిలి సాయిబాబా ఎన్నిక

## జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం చేస్తాం....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అడహక్ కమిటీ అధ్యక్షులుగా జంగిలి సాయిబాబాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సోమవారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీ నిధి గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లాల జగన్, జిల్లా అధ్యక్షులు నీల నరేష్ బాబు,జిల్లా కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి, జిల్లా కోశాధికారి కూచన సుప్రీం, జిల్లా ఉపాధ్యక్షులు చింతల మధు కృష్ణ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.అనంతరం జగన్ మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలపై నిరంతరం పోట్లాడే సంగం టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు.అదేవిధంగా నరేష్ బాబు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు అందరూ ఐక్యంగా ఉండాలని,సమస్యల పరిష్కరానికి సమిష్టిగా పనిచేయాలని అన్నారు.ఈ అడహక్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా చింతల రాజిరెడ్డి, గౌరవాధ్యక్షులుగా వనమైన వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కోడూరి కార్తీక్ ,పులి రాజు, కోశాధికారిగా మినుకూరి లక్ష్మణ్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా నీల పవన్, అల్వాల రాజు, కార్యవర్గ సభ్యులుగా వెంకన్న, ఇజ్జగిరి కరుణాకర్, కర్రె సంపత్, సిరిపాటిఅరుణ్ కుమార్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగ శంకర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 24 జూన్ 2025



# అక్రమ ఇంటి నిర్మాణాన్ని తొలగించాలి

కలెక్టర్ ఆఫీసులో ఫిర్యాదు చేసిన పాత హరిజన కాలనీ వాసులు.....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట గ్రామానికి చెందిన గందమల్ల వారి అందరికి సంబంధించిన ఖాళీ స్థలాన్ని ఓ వ్యక్తి ఒక్కరే గ్రామపంచాయతీలో పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇల్లు కట్టుకోవడం జరిగిందని అతనిపై చర్యలు తీసుకొని వెంటనే కట్టిన ఇల్లును తొలగించగలరని కలెక్టర్ ఆఫీస్ లో ప్రజావాణి సందర్భంగా డిపిఓ కి లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గందమల్ల కుటుంబ సభ్యులు మల్లేశం, పూర్ణచందర్, భాస్కర్, కిష్టయ్య, నరేందర్, మహేష్ , రాజు, కిష్టయ్య, అండాలు, ఎల్లమ్మ, కనుకమ్మ, ఎల్లమ్మ, జగదాంబ, కమలమ్మ, బాలమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది...



# ఎమ్మెల్యే పల్లా త్వరగా కోలుకోవాలి...

ఎమ్మెల్యేను కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నాయకులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర రెడ్డి ని శస్త్ర చికిత్స అనంతరం వారి యొక్క యోగక్షేమాలు, బాగోగులు కనుక్కొని త్వరగా కోలుకోని మన మండల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని ఎమ్మెల్యే పల్లాను ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు చల్లా శ్రీనివాస్ రెడ్డి, ఈదూలకంటి ప్రతాప్ రెడ్డి, గంగం సతీష్ రెడ్డి,కొప్పరపు శ్రీనివాస్ రెడ్డి, నాగీల్లా తిరుమల రెడ్డి లు పాల్గొన్నారు.

## దేశానికి జీవితం అంకితం చేసిన మహనీయుడు

# డా "శ్యామా ప్రసాద్ ముఖర్జీ



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం డా "శ్యామా ప్రసాద్ ముఖర్జీవర్ధంతి సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రం లో బీజేపీ మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆద్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ నిజమైన దేశభక్తుడు ,తన జీవితాన్ని దేశానికి అంకితం చేసిన దార్శనిక నాయకుడు,ఈ గంభీరమైన రోజున, మేము వారికి ఘనమైన నివాళులు అర్పిస్తున్నాము.డాక్టర్ శ్యామా ప్రసాద్ మూఖర్జీ,ఆయన త్యాగాలు మరియు ఆదర్శాలు మనకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి."ఒకే దేశం - ఒకే రాజ్యాంగం" అనే ఆయన దార్శనికత భారతదేశ ఐక్యత మరియు సమగ్రతకు పునాది వేసిందిబిజెపి కుటుంబం తరపున వారి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి. మండల సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి. ప్రధాన కార్యదర్శి గద్దరాజు. ఉపాధ్యక్షులు రాపల్లి చక్రపాణి. బీజేవైఎం ఉపాధ్యక్షుడు కక్కెళ్ళ గణేష్.సాయి భూత అధ్యక్షులు పురాణ రాంబాబు.కక్కెళ్ళ చంద్రం. భాస్కర్.కర్ణాకర్. తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

## టీజేయు జనగామ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్

## టీజేయు ప్రధాన కార్యదర్శిగా మంచికట్ల రాజేష్



ప్రజా గొంతుక/జనగామ జిల్లా జనగామ జిల్లా కేంద్రంలో సోమవారం రోజున స్థానిక బతుకమ్మ కుంటలో జనగామ జిల్లా అధ్యక్షుడు భూసా రమేష్ అధ్యక్షతన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సన్నాక సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు ప్రధాన కార్యదర్శి బింగి స్వామి ఆదేశాల మేరకు జనగామ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంచు కట్ల రాజేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్ ఉపాధ్యక్షులు దిగోజు సాంబయ్య ప్రచార కార్యదర్శిగా చిలువేరు మహేందర్ సహాయ కార్యదర్శులుగా సాతేలి రాజు ఎండి అప్రోచ్ కోశాధికారిగా చెల్లోజు నవీన్ చారి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కార్యక్రమం హనుమంతరం జనగామ జిల్లా అధ్యక్షుడు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్ గారిని కలిసి జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని స్థలాలు కలిగి ఉన్న జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లను మొదటి ప్రాధాన్యతగా తీసుకొని వర్కింగ్ జర్నలిస్టులకు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనిని సానుకూలంగా స్పందించిన జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా షేక్ మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలు పరిష్కరించే దిశగా మేము కృషి చేస్తున్నామని వర్కింగ్ జర్నలిస్టులందరికీ సంస్థ న్యాయం కల్పిస్తూ త్వరలోనే ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జర్నలిస్టులు పాల్గొనడం జరిగింది.

## గాగిళ్ళాపుర్ గ్రామం లో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు

# నోటు పుస్తకాల మరియు పాఠ్యపుస్తకాల పంపిణీ





ప్రజాగొంతుక న్యూస్ / మద్దూరు మండలం (ఏలూరి , బాలకృష్ణ)వేసవి సెలవుల అనంతరం జూన్ 12వ తేదీ నుండి పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యాయి,ఈ నేపథ్యంలోమద్దూరు మండలం గాగిళ్ళాపురం గ్రామంలోఎంపీ యూ పీ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు %జూ=% ఫండ్స్ తో "శ్రీ షిరిడీ సాయిబాబా టెంపుల్ ట్రస్ట్" ద్వారా శ్రీ తౌటి భూమయ్య గారు నోటు పుస్తకాలు, మరియు %ూఖ+ ఒ ఖఖ+% విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు మరియు ఒకటవ రెండవ తరగతుల




విద్యార్థులకు %జుమీ% పాఠ్య పుస్తకాలను అందించడం జరిగింది,ఈ కార్యక్రమం లో పాఠ్యపుస్తకాలను సంబంధిత గౌరవ మద్దూరు మండల ఎంపిడిఓ రామ్ మోహన్ రావు గారి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో గారు మాట్లాడుతూఎం పి యు పి ఎస్ గాగిళ్ళాపూర్ పాఠశాలలో ఉన్నటువంటి సదుపాయాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు,అదేవిధంగా ద్రవ్య నిరోధక వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వాటికి వ్యతిరేకంగా అవగాహన కల్పించారు,తదననంతరం పాఠశాల ఆవరణంలో ఎంపిడిఓ గారు మొక్కను నాటుతు పర్యావరణాన్ని కాపాడాలంటే పచ్చని చెట్లను పెంచాలని సూచించారు,ఆహ్వానించగానే విచ్చేసినటువంటి ఎంపిడిఓ గారికి ఉపాధ్యాయ బృందం వారు మార్యాధ పూర్వకంగా శాలువాతో సన్మానం చెయ్యడం జరిగింది,ఈ కార్యక్రమంలోగ్రామ పంచాయితీ సెక్రటరీ రజియా గారు , అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ గుంటిపల్లి కనుకవ్వ గారు ,మరియుజిఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హరిప్రసాద్ గారు ,సరళ గారు, అనురాధ గారు, శిరీష గారు,వెంకట్ రాజు గారు, బాలరాజు గారు, రవితేజ గారు, చంద్రకళ గారు తదితరులుపాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.